

మిడ్జిల్ మండలం లింబ్యాతండాలో ఇసుక తరలింపు ట్రాక్టర్లను జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

తక్కువ ధరకే ఇసుక

- పాలమూరు ఇసుక యాజమాన్య సంస్థ ద్వారా లబ్ధిదారులకు లాభం
- కలెక్టర్ రొనాల్డ్‌రోస్
- మిడ్జిల్ దుందుభి వాగులో ఇసుక తరలింపు ట్రాక్టర్ల ప్రారంభం

20

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మహబూబ్‌నగర్
బుధవారం 23, ఆగస్టు 2017, పేజీలు 20



నిధులు.. విధులు నిల్

- నిర్వీర్యమైన జిల్లా పరిషత్
- మూడేళ్లుగా ఇదే పరిస్థితి
- నిలిచిన బీఆర్‌జీఎఫ్, 14వ ఫైనాన్స్ నిధులు
- అరకొరగా వస్తున్న స్టేట్, జనరల్ ఫండ్సే దిక్కు
- అడ్మినిస్ట్రేషన్‌కే పరిమితమైన యంత్రాంగం
- గ్రామాల్లో తిరగలేకపోతున్న జడ్పీటీసీ సభ్యులు

వార్త మధ్య పేజీ లో..

గ్రామీణ పాలనా వ్యవస్థకు గుండెకాయలాంటి జిల్లా పరిషత్‌ నిర్వీర్యమైంది. నిధులు, విధులు లేకపోవడంతో అధికార యంత్రాంగం కార్యాలయాలకే పరిమితమవగా, ప్రజల్లో విస్తృతంగా తిరగాల్సిన జడ్పీ చైర్మన్, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు అడపా దడపా కార్యక్రమాలకే హాజరవుతున్నారు. గత పాలకవర్గం వరకు జిల్లా పరిషత్‌ నిధులు, పనులతో కళకళలాడింది. ప్రధానంగా కేంద్రం నుంచి వచ్చే బీఆర్‌జీఎఫ్(వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధుల పథకం), 13వ ఆర్థిక సంఘం నిధులతో పాటు, స్టేట్ ఫైనాన్స్‌తో జిల్లా పరిషత్‌ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేవారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం వచ్చాక బీఆర్‌జీఎఫ్ పథకాన్ని రద్దు చేయడం, 14వ ఆర్థిక సంఘం నిధులను కేవలం గ్రామ పంచాయతీలకే కేటాయించడంతో జిల్లా పరిషత్‌ ల కీలు విరిచినట్లైంది. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాలు, అంతర్గత సీసీ రోడ్లు, తాగునీటి పథకాలు, కమ్యూనిటీ హాళ్లు, స్కూల్ బిల్డింగులు తదితర ప్రజోపయోగ కార్యక్రమాలను ఈ పథకాల కింద వచ్చే నిధులతో చేపట్టేవారు. - మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి



డిగ్రీలో 50% మార్కులపై ఆందోళన



- టీచర్ పోస్టుల నిబంధనపై అభ్యర్థుల నిరసన
- జిల్లాలో 730 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ
- 498 ఎస్‌జీటీ.. 232 స్కూల్ అసిస్టెంట్..
- పోటీ పడనున్న 50 వేల మంది అభ్యర్థులు

3

మాదిగలను మోసం చేస్తున్న కేసీఆర్‌ను గద్దె దించుతాం

3

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ
- నర్వ మండలం కల్వాల్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

డీఈఓ కార్యాలయంలో ఇ-ఆఫీస్ అమలు

- తెలంగాణలోనే మహబూబ్‌నగర్‌లో తొలిసారి: డీఈఓ
- డెమో ఇచ్చిన ఎన్‌ఐసీ డీఐఓ

(వార్త 20లో..)

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

సింగిల్ విండోలను పటిష్టం చేశాం

● డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రాంప్రసాద్



నవాబ్‌పేట : ఉమ్మడి జిల్లాలోని సహకార సంఘాలను పటిష్టం చేసి అభివృద్ధి బాట పట్టించామని, మున్ముందు వీటిని మరింత పటిష్టం చేసేందుకు తమవంతు కృషి చేస్తామని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ వి.రాంప్రసాద్ అంటున్నారు. మంగళవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు..

పోటీ ప్రపంచంలో ప్రైవేటు బ్యాంకులకు ధీటుగా సహకార సంఘాలు సేవలందించడం లేదనే విమర్శలున్నాయి కాదా..?

ఉమ్మడి జిల్లాలో సహకార సంఘాలను గతంలో కంటే మూడున్నర సంవత్సరాలుగా అభివృద్ధి బాటలో పట్టించాం. తమ హయాంలో సహకార సంఘాలు రైతులకు అవసరమైన సేవలందిస్తున్నాయి. మున్ముందు కూడా మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతాం. ఉమ్మడి జిల్లాల్లోని అన్ని ప్రాంతాల్లో, అన్ని వర్గాల ప్రజలకు సహకార సంఘాల ద్వారా సేవలందిస్తూనే ఉన్నాం. ప్రైవేటు బ్యాంకులకు ధీటుగా సింగిల్ విండోలు సేవలందిస్తున్నాయి. ఇందులో ఎవరికీ ఎలాంటి సందేహం అవసరం లేదు.

డీసీఎంఎస్ ద్వారా ఎలాంటి సేవలందిస్తున్నారు..?

గతంలో ఎన్నడు లేని విధంగా రైతులకు ఎరువులు, విత్తనాలు అందించే ప్రక్రియ చేపట్టాం. దీని వల్ల మారుమూల ప్రాంతాల్లో ఉన్న రైతులకు ఎంతో మేలు చేకూరింది. అలాగే ప్రతి సీజన్ లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం సేకరించి రైతుకు సకాలంలో డబ్బులు అందేలా కృషి చేస్తున్నాం. రైతులకు మున్ముందు కూడా ఎరువులు, విత్తనాలు అందించేలా చూస్తాం.

సహకార సంఘాల్లో రుణాలు సకాలంలో ఇవ్వడం లేదని కొందరు రైతులు ఆరోపిస్తున్నారు.. దీని మీరేమంటారు..?

గతం కంటే తాము సహకార సంఘాల ద్వారానే రుణాలు రైతులకు విరివిగా అందిస్తున్నాం. రైతులు రుణానికి సంబంధించిన అన్ని దస్తావేదులు తీసుకొస్తే వెంటనే చెల్లిస్తున్నాం. మూడు సంవత్సరాల్లో రైతులకు రుణాలు చెల్లించాం.

ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని రైతులకు చెల్లిస్తున్నారా..?

ప్రభుత్వం ఇస్తున్న నాలుగు విడతల రుణమాఫీని తమ బ్యాంకుల పరిధిలోని అన్ని కార్యాలయాల్లో అర్హత కలిగిన ప్రతిరైతుకు సబ్సిడీ రుణాలు చెల్లించాం. ఎక్కడైనా సబ్సిడీ డబ్బులు చెల్లించనట్లయితే వెంటనే సంబందిత సహకార బ్యాంకుల్లో సంప్రదించాలి.

సహకార సంఘాల్లో రివకరీలు తక్కువగా నమోదు ఉన్నట్లు అధికారులు వాపోతున్నట్లురు కదా.. మీరు ఏమంటారు..?

గతంలో దీర్ఘకాలిక రుణాలు రివకరీ చేయనిమాట వాస్తవమే. అయితే గడిచిన మూడు సంవత్సరాల్లో 70శాతం రుణాలు రికవరీ చేశాం. ఇంకా పెండింగ్‌లో ఉన్న రుణాలు రికవరీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం.

సహకార సంఘాల ఆస్థులు ఆక్రమణలకు గురవుతున్నాయన్న ఆరోపణలున్నాయి కదా.. ఇది వాస్తవమేనా..?

ఉమ్మడి జిల్లాలో వివిధ ప్రాంతాల్లో సహకార సంఘాల ఆస్థులు కబ్జాలకు గురైన మాట వాస్తవమే. వీటిని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా నిధులు కేటాయించి స్థలాలు స్వాధీనం చేసుకొని రక్షణ కంచెలు ఏర్పాటు చేశాం. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో సహకార సంఘం ఆస్థులు భద్రంగానే ఉన్నాయి.

రైతు సంక్షేమానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

రైతులకు ఎంత చేసిన తక్కువే. అయితే సహకార సంఘాలు రైతుల చెంతకే వెళ్లి వారికి సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నాయి. ప్రభుత్వం ఇచ్చే లక్ష్యాన్ని బట్టి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకొని రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తాం. రానున్న కాలంలో మెరుగైన సేవలందించడమే మా ముందున్న లక్ష్యం.

'దసరా సెలవుల్లో బదిలీలు చేపట్టాలి'

టీచర్ వాయిస్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : దసరా సెలవుల్లో పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని తాపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం సునీల్‌కుమార్ డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై ఆయన మాటల్లోనే.. జీఓ నెంబర్ 223 రద్దు చేసి జీఓ 302ను పునరుద్ధరించి ఉపాధ్యాయులకు జేఎల్‌లుగా పదోన్నతులు కల్పించాలి. పండిట్, పీఈటీ పోస్టులను అప్‌గ్రెడ్ చేసే ప్రక్రియను చేపట్టాలి. డిప్యూటీ డీఈఓ పోస్టులను పునరుద్ధరించి తాలుకాకో అధికారిని నియమించాలి. అలాగే పదోన్నతుల ద్వారా ఇన్ చార్జిలుగా ఉన్న వారిని రెగ్యులర్ ఎంఈఓలుగా పదోన్నతులు కల్పించాలి.

ఉద్యోగపర్వం

ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆరోగ్య భద్రత



● హెల్త్ కార్డు సౌకర్యం కల్పించిన తెలంగాణ ప్రభుత్వం
● జర్నలిస్టులకు కూడా..
● ఈహెచ్ ఎస్‌తో ఉచిత వైద్య సేవలు
● కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ వర్తింపు
● హర్షం వ్యక్తం చేస్తున్న ఎంప్లాయీస్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంప్లాయిమెంట్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ ఎస్) పథకం కింద ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, జర్నలిస్టులతో పాటు వారి వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య భద్రత కల్పించింది. ఈ హెల్త్‌కార్డులున్న వారికి ప్రభుత్వ, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత చికిత్స అందుతుంది. దీంతో ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా ఆయా ఆస్పత్రుల్లో ఉచితంగా వైద్యం చేయించుకోవచ్చు. హెల్త్ కార్డు పొందిన వారికి నగదు రహిత చికిత్స అందించే విధానం 2013 నవంబర్ నుంచి అమలు చేసేందుకు అప్పటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. జీఓ నెంబర్లు 40, 174, 175, 178లను ఇచ్చింది. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ దీనిని మరింత పకడ్బందీగా మార్చారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పెన్షనర్ల వేతనం నుంచి ఎలాంటి రుసుం చెల్లించకుండానే పూర్తి నగదు రహిత చికిత్స చేసే విధంగా 26-3-2015లో జీఓ ఎంఎస్ నెంబర్ 24ను తీసుకొచ్చారు. ఈహెచ్ ఎస్ విధానాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు వైద్య, ఆరోగ్య శాఖను ఆదేశించారు. ఇందుకు సంబంధించి అన్ని కార్పొరేట్ ఆస్పత్రుల యజమాన్యాలతో వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు జరిపి కార్డు ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, జర్నలిస్టులకు ఈ విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు.

● ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ ద్వారా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో ఆరోగ్య భద్రత కల్పించింది. ఈ పథకం అమలు చేసే బాధ్యత ఆరోగ్యశ్రీ హెల్త్ ట్రస్టుకు అప్పగించింది. ఈ ట్రస్టులకు చైర్మన్ గా చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలుగా ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్స్‌ను నియమించింది. ఇందులో 60 శాతం సాధారణ పరిపాలన శాఖకు చెందిన వారు ప్రతినిధులుగా, 40 శాతం సభ్యులు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, జర్నలిస్టు సంఘాలకు చెందిన వారు సభ్యులుగా ఉంటారు.

● ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, జర్నలిస్టులుగా పని చేస్తున్న వారితో పాటు వారి కుటుంబ సభ్యులకు ఈ పథకం వర్తింప చేసేలా ఉత్తర్వులో పొందుపర్చారు. కుటుంబంలో భార్యాభర్తలు ఇద్దరు ఉద్యోగులైతే ఒక్కరు మాత్రమే సభ్యులుగా చేరాలి. వారితో పాటు వారి కుటుంబంలో ఉన్న సభ్యులకు ఈ పథకం వర్తిస్తుంది. వారందరు కూడ కార్డు పొందేందుకు వారివారి పేర్లు నమోదు చేయించుకోవాలి.



అన్ని రకాల వ్యాధులకు చికిత్స..

హెల్త్ కార్డు పొందిన వారికి ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ కింద అన్ని రకాల వ్యాధులకు అన్ని కార్పొరేట్, ప్రైవేట్, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందిస్తారు. ఆస్పత్రిలో చేరిన రోజు నుంచి డిస్‌చార్జి అయిన రోజు వరకు అన్ని వైద్య ఖర్చులు (మందులు, పరీక్షలు, స్కానింగ్, రూం చార్జీలు) ఈ పథకంలోకి వస్తాయి. ఎలాంటి డబ్బు చెల్లించకుండా చికిత్స పొందవచ్చు. ఇందుకు సంబంధించి ఎలాంటి ఖర్చు (ఆదాయం) పరిమితి లేదు. దీర్ఘకాలిక వ్యాధులకు ఉపయోగపడుతుంది. ప్రధానంగా డయాబెటిక్, హైపర్‌టెన్షన్ , కరోనరి అర్చరి డిసిజెస్, గుండె వ్యాధులు, కిడ్నీ, టీబీ, క్యాన్సర్ లాంటి అన్ని వ్యాధులకు సంబంధించి ఈ పథకం కింద ఉచిత చికిత్స పొందవచ్చు.



ఈహెచ్ ఎస్ ఎంతో మేలు

ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా ఎంతో మేలు చేకూరుతుంది. కుటుంబంలో వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి ఈ పథకం ద్వారా హెల్త్ కార్డు ఉంటే ఉచిత చికిత్స పొందవచ్చు. మా సంఘం ఈహెచ్ ఎస్ పథకం అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చాం.

- నారాయణగౌడ్, పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి



ఆరోగ్యానికి భరోసా కలిగింది..

ఎంప్లాయీస్ హెల్త్ స్కీం ద్వారా కార్పొరేట్ ఆస్పత్రుల్లో అందిస్తున్న ఈ పథకం ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆరోగ్యానికి ఎంతో భద్రత, భరోసా కలిగించింది. ఆనారోగ్యానికి గురైతే హెల్త్ కార్డు ఉంటే చాలు ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవచ్చని ధైర్యంగా ఉంటున్నాం.

- రామకృష్ణ, ఉద్యోగి

చదువుల తల్లి సరస్వతీమాతకు నిత్యపూజలు

ఆధ్యాత్మికం



భూత్పూర్ : చదువులో రాణించాలంటే జ్ఞానంతో పాటు దైవానుగ్రహం కూడా ఎంతో ముఖ్యమని పెద్దలు అంటుంటారు. స్థానిక సరస్వతీమాత అనుగ్రహాన్ని పొందాలంటే నిత్యపూజలు తప్పనిసరి చేయాలని స్థానిక అమ్మవారి ఆలయ పూజారి ప్రభులింగం అంటున్నారు. సరస్వతీమాత విశిష్టత ఆయన మాటల్లోనే.. మండలంలోని అమిస్తాపూర్ గ్రామ శివారులో ఉన్న ఒక వాగు వద్ద కాకతీయుల కాలంలో వెలిసిన అతి పురాతన సరస్వతి, గణపతి దేవాలయాలు వెలిసి ఉన్నట్లు ఆర్‌ఎస్‌ఎస్ సభ్యులు, గ్రామస్థులు పదేళ్ల క్రితం ఆనవాళ్లను గుర్తించారు. వెంటనే ఇక్కడ సాక్షిగణపతి, సరస్వతి దేవాలయాన్ని నిర్మించాలని వారు అనుకున్నారు. దాతల సహాయంతో సరస్వతీ దేవాలయాన్ని నిర్మాణం చేశారు. అప్పటినుంచి ప్రతినిత్యం సరస్వతీ మాతకు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. జిల్లాలో ఎక్కడ లేనివిధంగా ఇక్కడ సరస్వతి విగ్రహం ప్రతిష్ఠించారు. అయితే ఈ అమ్మవారిని దర్శించినా, పూజలు చేసినా మంచి ఫలితాన్ని ఇస్తుందని, ప్రతి గురువారం చాలా మంది ఇక్కడ తమ పిల్లలతో అక్షరభ్యాసం చేయిస్తుంటారు. అదేవిధంగా ప్రతిఏటా దేవీనవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇక్కడ అమ్మవారిని తొమ్మిది అవతారాలుగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అప్పుడు పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. అమ్మవారి అనుగ్రహంతో మంచి ఫలితాన్ని పొందుతున్న చుట్టుపక్కల గ్రామస్థులు మొక్కులను తీర్చుకునేందుకు ప్రతి గురువారం దర్శనానికి వస్తుంటారు. భక్తులతో దేవాలయం ఎంతో కళకళలాడుతుంది. సరస్వతీదేవికి నిత్య పూజలు చేయడం వల్ల పిల్లలు ఉన్నత చదువుల్లో రాణిస్తారు. ఈ విషయంలో పరిసర ప్రాంతాల వారికి ఎక్కువ నమ్మకం ఉంది.



ప్రభులింగం



పద్మావతి కాలనీ బ్యాంకు ముందు ధర్నా చేస్తున్న ఉద్యోగులు

బ్యాంకు ఉద్యోగుల సమ్మె

మహబూబ్‌నగర్ టౌన్: బ్యాంకుల విలీనాన్ని వ్యతిరేకించడంతో పాటు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రధాన బ్యాంకు శాఖల ఉద్యోగులు సమ్మె నిర్వహించారు. యూనైటెడ్ ఫోరంగా ఏర్పడి సమ్మె చేశారు. ఎస్‌బీఐ, ఆంధ్రబ్యాంక్, యూబీఐతో పాటు ప్రధాన బ్యాంకులన్నీ మూతపడ్డాయి. స్థానిక పద్మావతి కాలనీలోని ఎస్‌బీఐ బ్యాంకు ముందు, పద్మావతి కాలనీ ఆంధ్రబ్యాంకు ముందు ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగ సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బ్యాంకుల మూతతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. గ్రామీణ బ్యాంక్ శాఖలు, ప్రైవేట్ బ్యాంకులు యథావిధిగా పని చేశాయి.

డిగ్రీలో 50 శాతం

మార్కులపై ఆందోళన

- టీచర్ పోస్టుల నిబంధనపై అభ్యర్థుల నిరసన
- జిల్లాలో 730 పోస్టులు ఖాళీ
- పోటీ పడనున్న 50 వేల మంది అభ్యర్థులు
- సుప్రీం ఆదేశాలు అమలయ్యేనా?

ఉపాధ్యాయ నియామక పరీక్షకు దరఖాస్తు చేసుకునే వారికి డిగ్రీలో 50 శాతం మార్కులు ఉండాలన్న నిబంధనను తప్పనిసరి చేయాలని విద్యాశాఖ భావించడంపై అభ్యర్థుల్లో ఆందోళన వ్యక్తమౌతోంది. పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కిషన్ ఉపాధ్యాయ సంఘాల నాయకులతో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఈ ప్రకటన చేశారు. 2012 నుంచి నియామకాలు చేపట్టకపోవడంతో అభ్యర్థులు ఇప్పటికే తీవ్ర నిరాశలో ఉన్నారు. తాజా ప్రకటనతో డీఎస్సీ మరింత ఆలస్యమయ్యే పరిస్థితి ఉన్నదని ఉపాధ్యాయ సంఘాల నేతలు అంటున్నారు.

\- మహబూబ్‌నగర్ విద్యావిభాగం

అదిగో డీఎస్సీ .. ఇదిగో డీఎస్సీ అంటూ చెబుతున్న ప్రభుత్వం ఎంతకూ ప్రకటన జారీ చేయకపోవడంతో అభర్థులు అయోమయానికి గురవుతున్నారు. ఈ విషయమై దేశ సర్వోన్నత న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వానికి చివాట్లు పెట్టిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 11లోపు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించింది. దాంతో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) నిర్వహించిన ప్రభుత్వం ఈ నెల 4న ఫలితాలను కూడా జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులతో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఉపాధ్యాయ నియామక పరీక్షకు దరఖాస్తు చేసుకునే వారికి డిగ్రీలో 50 శాతం మార్కులు ఉండాలన్న నిబంధన పెట్టనున్నట్లు విద్యాశాఖ కార్యదర్శి జి.కిషన్ తెలిపారు. దాంతో అభ్యర్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి ప్రకటన, ఉపాధ్యాయ సంఘాల్లో కొన్ని బదిలీలు, పదోన్నతులు అయిపోయాకే డీఎస్సీ నిర్వహించాలని చెప్పడం అభ్యర్థులను మరింత నిరాశకు గురి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ సారైనా సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం సెప్టెంబర్ 11 నాటికి నోటిఫికేషన్ ఇస్తారా? లేదా? అన్నది వేచి చూడాలి.

జిల్లాలో 730 పోస్టులు ఖాళీ

జిల్లాలో 730 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు విద్యాశాఖ ఇప్పటికే లెక్క తేల్చింది. ఈ సమాచారాన్ని పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌కు పంపించింది. 730 పోస్టుల్లో 498 సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు కాగా, 232 స్కూల్ అసిస్టెంట్, పీఈటీ, భాషాపండిట్ పోస్టులు ఉన్నాయి. 498 సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు టీటీసీ పూర్తి చేసి, టెట్ ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులు కాగా, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు బీఎడ్ పూర్తి చేసి, టెట్ పేపర్-2 అర్హత సాధించిన వారు అర్హులు. 498 ఎస్‌జీటీ పోస్టులకు సుమారు 18 వేల మంది అభ్యర్థులు పోటీపడే అవకాశం ఉండగా, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు 32 వేలకుపైగా అభ్యర్థులు పోటీ పడే అవకాశం ఉందని తెలుస్తోంది.

50 శాతం మార్కుల నిబంధన తగదు



ఉపాధ్యాయ నియామక పరీక్షను ఆలస్యం చేసేందుకే డిగ్రీలో 50 శాతం మార్కులు ఉండాలన్న నిబంధనను ప్రభుత్వం పెడుతుంది. ఈ నిబంధనలతో గ్రామీణ ప్రాంత అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని, వెంటనే డీఎస్సీని నిర్వహించాలి.

\-బోయిని ఆంజనేయులు, గండీడ్

సుప్రీం ఆదేశాలను పాటించాలి



ఉపాధ్యాయ పోస్టుల భర్తీ నోటిఫికేషన్ ఇప్పుడు.. ఇప్పుడు అంటూ ప్రభుత్వం ఊరిస్తూ వస్తోంది. ఎలాంటి నిబంధనలు లేకుండా గతంలో నిర్వహించినట్లు డీఎస్సీని నిర్వహించాలి. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 11లోపు నోటిఫికేషన్ విడుదల చేయాలి.

\-మహేందర్, మహబూబ్‌నగర్

మాదిగలను మోసం చేస్తున్న

కేసీఆర్‌ను గద్దె దించుతాం

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ
- నర్వ మండలం కల్వాల్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూల మాల వేస్తున్న మందకృష్ణ

నర్వ: మాదిగలను అడుగడుగునా మోసం చేస్తున్న కేసీఆర్‌ను గద్దె దించడం ఖాయమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం నర్వ మండలం కల్వాల్ గ్రామంలో ఆయన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొని, మాట్లాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి విరుద్ధంగా పాలన కొనసాగిస్తున్న కేసీఆర్ మాదిగలపై వివక్ష చూపుతున్నారన్నారు. మాలలు, మాదిగలు 14 మంది ఎమ్మెల్యేలు ఉంటే కేవలం ఒక్కరికి మంత్రి పదవి ఇచ్చి, వెలమలకు నాలుగు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దేశంలోని అసమానతలు తొలగి పోవాలంటే ఏబీసీడీ వర్గీకరణ అమలు కావాలని అన్నారు. దళితులపై దాడులు, అత్యాచారాలు, దౌర్జన్యాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకు ముందు గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. విగ్రహ దాత దండు అయ్యప్పను సన్మానించారు. సంఘం నాయకులు మంద కృష్ణను పూలమాల, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుడిసె వెంకటయ్య, జిల్లా ఇన్ చార్జీ బాబన్న, జిల్లా, మండల నాయకులు జయప్ప, అర్జున్, విజయ్, గ్రామ సర్పంచ్ ప్రమీలా వెంకట్‌రెడ్డి, మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యా ప్రదాత వెంకటరామారెడ్డి

- నివాళ్లు అర్పించిన ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్



వెంకటరామారెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

క్లాక్‌టవర్: నిజాం కాలంలోనే కొత్వాల్‌గా విధులను నిర్వహించి విద్యాభివృద్ధి కోసం హాస్టళ్లు, కళాశాలలను స్థాపించిన మహానుభావుడు రాజా బహదూర్ వెంకట్రామరెడ్డి అని ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు. మంగళవారం వెంకటరామారెడ్డి 149వ జయంతి సందర్భంగా పాలమూరు రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1917లో హైదరాబాద్‌లోని అబిడ్స్‌లో రెడ్డి హాస్టల్ నెలకొల్పి ఎందరికో విద్యను అందించి ఉన్నతులుగా తీర్చిదిద్దారని అన్నారు. ఆయన స్ఫూర్తితో జిల్లాలో పాలమూరు రెడ్డిసేవా సమితి వారు బాలుర, బాలికల వసతి గృహాలను నెలకొల్పారన్నారు. అన్ని వర్గాల వారికి ఉన్నత చదువుల కోసం ఆసరా కల్పించడం హర్షణీయమన్నారు. జిల్లాలో నెలకొల్పే ఓ ప్రాజెక్టుకు ఆయన పేరు పెట్టాలని కోరారు. ముఖ్యమంత్రి ఆయన సేవలను గుర్తించి, ఆయన జయంతి నాడే 10 ఎకరాల్లో 10 కోట్లతో భవన నిర్మాణానికి భూమి పూజ చేశారని తెలిపారు. పాలమూరు రెడ్డి సేవా సమితి తరపున సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రూ.25 వేల చెక్కును వైద్య విద్యను చదువుతున్న మల్లెల సుదీప్‌రెడికి అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాధాఅమర్, రెడ్డి సేవా సమితి గౌరవ అధ్యక్షుడు చిన్నారెడ్డి, నాయకులు మనోహర్‌రెడ్డి తూము ఇంద్రసేనారెడ్డి, అనంతరెడ్డి, పటోళ్ల లక్ష్మారెడ్డి, రాఘవరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి, పాండురంగారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, విఠల్‌రెడ్డి సుదీప్‌రెడ్డి, సురెందర్‌రెడ్డి, మహిళా విభాగం వనజ, వరలక్ష్మి, పవన్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

వికలాంగులకు ఉచిత శిక్షణ

మహబూబ్‌నగర్ రూరల్ : జిల్లాలోని నిరుద్యోగ వికలాంగులకు కంప్యూటర్, ఇంటర్‌నెట్, టైపింగ్, బ్యాంకింగ్, రైల్వేస్ కాంపిటేటివ్ సాఫ్ట్‌వేర్, స్పోకెX ఇంగ్లీష్, ఎంబ్రాయిడ్, అప్లికేషనX్స వంటి తదితర విభాగాల్లో ఉచిత శిక్షణ ఇచ్చి అనంతరం ప్రైవేట్ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు డీఆర్‌డీఏ పీడీ జగదీశ్వర్‌రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల మక్తల్, మాగనూర్, నర్వ, ఊట్కూర్, కృష్ణ, ధన్వాడ, మరికల్, పేట, దామరగిద్ద మండలాల అభ్యర్థులకు బుధవారం పేటలోని మహిళా సమాఖ్య భవనంలో, 24న రేపు దేవరకద్ర మహిళ సమాఖ్యలో దేవరకద్ర, సీసీకుంట, అడ్డాకుల, భూత్పూర్, ముసాపేట మండలాల వారికి ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు.

హన్వాడ మండల కార్యదర్శుల నెంబర్లు

గుడ్డి మల్కాపూర్	9581598168
వేపూర్	9505015454
కొత్తపేట్	9441030527
సల్లోనిపల్లి	7842949108
మునిమోక్షం	9505528829
బుద్దారం	9582394810
టంకర	9581598168
పొనగట్టుపల్లి	8106750019

హన్వాడ మండల అధికారుల నంబర్లు

తహసీల్దార్	9000101448
ఎంపీడీఓ	8008901009
ఎస్సై	9490619630
విద్యుతX శాఖ ఏఈ	9440813462
వ్యవసాయ శాఖ ఏఓ	7288894301
ఏఈ పీఆర్	9440296836
ఎంఈఓ	9441251313
ఆయుర్వేదిక్ డాక్టర్	9440770070
ఏపీఎం	8790990669
ఏపీఓ	7095504061
ఇరిగేషన్ ఏఈ	9494268002
వాటర్‌గ్రిడ్ ఏఈ	7995660183
ఆర్ఎంబీ ఏఈ	9440819271
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660181

గండీడ్ మండల అధికారుల నెంబర్లు

ఎంపీడీఓ	9949995465
తహసీల్దార్	9100901419
ఎంఈఓ	9490501256
ఎస్ఐ	9440627266
వ్యవసాయ అధికారి	7288894664
ఏపీఎం	9177303893
ఏపీఓ	7095505237
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	8886332085
ఎఫ్ఎస్ఓ	9490019169

మ. నగర్ మండల అధికారుల నెంబర్లు

తహసీల్దార్	9100901417
ఎంపీడీఓ	8008901021
ఎస్సై	9440795708
వ్యవసాయ ఏడీ	7288894300
ఎంఈఓ	9490411969
విద్యుతX ఏఈ	9440813890
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660171
ఆర్అండ్ బీ ఏఈ	9440819260
ఐబీ ఏఈ	9701375933
ఏపీఎం	8790990653

ఇప్పుడే ఇట్లుంటే..
ముందరెట్లా..?

- గ్రామాల్లో నీటి సమస్యపై సభ్యుల ఆందోళన
- అధికారుల పనితీరుపై ఎంపీపీ ఆగ్రహం
- వారంలో నీటి సమస్యకు పరిష్కారం: ఎమ్మెల్యే
- వాడీవేడిగా మండల సర్వసభ్య సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్


హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

మహబూబ్‌నగర్ రూరల్ : వర్షాకాలంలో ఇప్పుడే తాగడానికి నీళ్లు లేవని, ముమ్ముందు పరిస్థితి ఏంటని సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులను నిలదీశారు. మంగళవారం స్థానిక మండల పరిషతX కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం వాడీవేడిగా కొనసాగింది. మొత్తం 25 శాఖలకు గాను 13 శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన నివేదికలు అందజేయకపోవడంతో అధికారులపై ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలమూరులో పని చేస్తున్నారా లేదా హైదరాబాద్‌లో పని చేస్తున్నారా అని ప్రశ్నించారు. సభ ప్రారంభంలో వ్యవసాయాధికారి అభివృద్ధి పనులను వివరిస్తుండగానే మధ్యలో వెంకటాపూర్ సర్పంచX శ్రీనివాస్‌యాదవ్ కలుగజేసుకొని మూడేళ్లుగా మట్టి పరీక్షలు చేస్తున్నా రిపోర్టు ఇవ్వడం లేదన్నారు. పేరుకు మాత్రమే ధర్మపూర్, మాచనX పల్లిలో మట్టి నమూన ల్యాబ్స్ ఏర్పాటు చేశారని, వాటి వల్ల ఎలాంటి ఉపయోగం లేదన్నారు. ఎంఈఓ స్వర్ణలత అభివృద్ధి పనులను వివరిస్తుండగా దివిటిపల్లి సర్పంచX పాండురంగారెడ్డి కలగజేసుకొని ఉపాధ్యాయులు పాఠశాలలకు తాగి వస్తున్నారని, సమయపాలన పాటించడం లేదని ఆరోపించారు. బొక్కలోనిపల్లిలో పాఠశాల భవనం శిథిలావస్థకు చేరిందని సర్పంచX అన్నారు. కోటకదిర ఎంపీటీసీ దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ మన్యంకొండ స్టేజీ వద్ద ఉన్న ఉన్నత పాఠశాలలో అసలు మూత్రశాలలే లేవన్నారు. ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

● నీటి సమస్యపై సమావేశం చర్చ, ఉపాధి హామీ బిల్లుల అంశం వైపునకు మారింది. దాదాపు 10 నెలల నుంచి బిల్లులు రావడం లేదని సభ్యులు అన్నారు. ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ కలుగజేసుకొని ఎందుకు రావడం లేదని ఉపాధి పీడీకి ఫోనX చేసి త్వరలో డబ్బులు వచ్చేలా చూడాలన్నారు. ఫత్తేపూర్‌లో చాలా మందికి అకౌంట్లు లేవని, వెంటనే తెరిపించాలని ఆదేశించారు.

● వారం రోజుల్లో బొక్కలోనిపల్లి, రాంచంద్రాపూర్‌తో సహా మరో 5 గ్రామాలకు కోయిల్‌సాగర్ నీటి సరఫరా అయ్యేటట్లు చూస్తామని, మిగతా గ్రామాలకు ట్యాంకర్లను ఏర్పాటు చేయిస్తామని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ప్రతి గ్రామంలో వాటర్ ట్యాంకులను నిర్మించాలని నిధులిచ్చినా ఆలస్యం ఎందుకు చేస్తున్నారని సర్పంచులను ప్రశ్నించారు. త్వరగా ట్యాంకులను నిర్మించిన సర్పంచX కు మరో రూ.30లక్షలు అదనపు నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఎంపీపీ కృతజ్ఞలతో సభను ముగించారు. కార్యక్రమంలో ఎంపీపీ సావిత్రి, జడ్పీటీసీ శ్రీదేవి, వైస్ ఎంపీపీ సరస్వతమ్మ, ఎంపీడీఓ మొగులప్ప, తహసీల్దార్ శంకర్, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులున్నారు.

'పథకాలను గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలి'


కేసీఆర్ కిట్‌ను పంపిణీ చేస్తున్న హరిశ్చంద్రారెడ్డి

గండీడ్ : ప్రభుత్వం గర్భిణుల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి హరిశ్చంద్రారెడ్డి అన్నారు. మండలంలోని మహ్మదాబాద్, నంచర్ల గ్రామాల్లో ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని మంగళవారం ఆయన పర్యవేక్షించారు. అనంతరం మహ్మదాబాద్ పీహెచX సీలో డెలివరీ అయిన శాంతకు కేసీఆర్ కిట్టును పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి వేణుగోపాల్‌రెడ్డి, వైద్యాధికారి జ్యోత్స్నరాణి, స్టాఫ్‌నర్స్ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలోకి టీఆర్ఎస్ జమిస్తాపూర్ గ్రామ అధ్యక్షుడు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి

మహబూబ్‌నగర్ రూరల్ : మండలంలోని జమిస్తాపూర్‌లో టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రాఘవేందర్ యాదవ్ బీజేపీలో చేరారు. మంగళవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి సమక్షంలో ఆయనతో పాటు గ్రామానికి చెందిన బంటురాజు, సతీష్ గౌడ్, వి.నాగరాజు, ఎండీ ఇమామ్, పి.వెంకటేష్, వి.నగేష్, ఎ.నరేందర్‌గౌడ్ తదితరులు చేరారు. కార్యక్రమంలో జాం శ్రీను, శివనాయక్, కరుణాకర్‌గౌడ్, నాగరాజుగౌడ్, సతీష్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'బోడ గుట్టలపై పదివేల మొక్కలు నాటుతాం'


మొక్కలు నాటడాన్ని పరిశీలిస్తున్న ఎంపడీఓ నటరాజ్

చిన్నదర్పల్లి (హన్వాడ) : చిన్నదర్పల్లి సమీపంలోని బోడ గుట్టలపై 10వేల మొక్కలు నాటనున్నట్లు ఎంపీడీఓ నటరాజ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన గుట్టపై కూలీలు నాటిన నాటుతున్న మొక్కలను పరిశీలించారు. మొక్కలు ఏపుగా పెరిగేలా మంచిగా నాటాలని సూచించారు. గుట్టలపై మొక్కలు పెరిగితే వర్షాలు బాగా కురుస్తాయని వివరించారు. ఆయోధ్యనగర్ గొండ్యాల, కిష్టంపల్లి గ్రామాల్లో హరితహారం కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది ఉన్నారు.

ఏడో రోజుకు చేరిన తపాలా ఉద్యోగుల సమ్మె


నినాదాలు చేస్తున్న తపాలా ఉద్యోగులు

మహబూబ్‌నగర్ రూరల్ : తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మె మంగళవారంతో ఏడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆ సంఘం సభ్యుడు బాలకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా తమను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు మొగులయ్య, ఆర్.బాలకృష్ణ, రవీందర్‌రెడ్డి, రమేష్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులున్నారు.

కొనసాగుతున్న పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

గండీడ్ : మండలంలోని గాదిర్యాల్, దూళ్లపల్లి, చౌదర్‌పల్లి తదితర గ్రామాల్లో మంగళవారం పీఆర్టీయూ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్‌రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్‌లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు చెన్నప్ప, అమరేందర్‌రెడ్డి, శైలేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెన్నచేడ్‌లో సీతారాముల ఊరేగింపు

గండీడ్ : శ్రావణమాసం ముగింపు సందర్భంగా మండలంలోని వెన్నచేడ్ గ్రామంలో మంగళవారం సీతారాముల ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచX టి.గోపాల్ ఆధ్వర్యంలో భజన సంకీర్తనలు, ఆటపాటల మధ్య గ్రామంలోని వీదుల గుండా ర్యాలీ చేపట్టారు.

'బాలికలపై వివక్ష చూపొద్దు'

హన్వాడ : శిశు సంరక్షణకు అందరు కృషి చేయాలని, బాలికలపై వివక్షత చూపించొద్దని లెప్రసీ సొసైటీ స్వచ్ఛంద సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ సుబ్బారావు సూచించారు. మండలంలోని నాయినోనిపల్లి గ్రామంలో మంగళవారం ఆ సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, శిశు సంరక్షణతో పాటు వివిధ అంశాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో తిరిగి పలువురితో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలతో పాటు గ్రామంలోని ముఖ్యులకు ముందుగా దీనిపై అవగాహన కల్పించి వివరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచX అరుణ, మండల కో-ఆర్డినేటర్ పద్మమ్మ, గంగపురి, నర్సమ్మ, చంద్రయ్య పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో రేపు ఉద్యోగ మేళ

మహబూబ్‌నగర్ రూరల్ : జిల్లాలోని నిరుద్యోగ యువకులకు గురువారం కలెక్టరేట్‌లోని ఈజీఎంఎం కార్యాలయంలో కె.ఎస్.బేకర్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలో 70 మంది సేల్స్ బాయ్స్, పిజ్జాబర్గర్ మేకింగ్ బాయ్స్ ఉద్యోగులకు సంబంధించి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు డీఆర్‌డీఏ పీడీ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్సెస్సీ ఆపైన చదివి 18 నుంచి 25 ఏళ్ల వయస్సు ఉన్న యువకులు అర్హులు అని తెలిపారు. ఎంపికైన వారు హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో పని చేయాలని, నెలకు రూ.10వేలు వేతనం చెల్లిస్తారని ఆ ప్రకటనలో తెలిపారు.

పోలీస్‌స్టేషనX ను పరిశీలించిన డీఎస్పీ

హన్వాడ : స్థానిక పోలీస్‌స్టేషనX ను మంగళవారం డీఎస్పీ భాస్కర్ పరిశీలించారు. నెల నెల రికార్డును రాసే విధానంతో పాటు పోలీస్‌స్టేషనX లో ఉండాల్సిన వాటన్నింటిని పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, పరిష్కరించే విధానాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

సామూహిక సెలవు ప్రకటించాలని వినతి

హన్వాడ : సెప్టెంబర్ 1న సామూహిక సెలవు ప్రకటించి సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టే కార్యక్రమానికి సెలవు ఇవ్వాలని కోరుతూ స్థానిక ఎంపీడీఓతో ఆయా పాఠశాలల హెచX ఎంలకు సీపీఎస్ డివిజనX అధ్యక్షులు పరమేశ్వర్, రవికుమార్, కాశప్పతో పాటు పలువురు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు.

కందనూలుకు.. అవార్డుల పంట

కపిలవాయి లింగమూర్తికి దేవులపల్లి పురస్కారం



అవార్డు స్వీకరిస్తున్న కపిలవాయి లింగమూర్తి

ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్ : ప్రముఖ కవి, శిలాశాసనాలు, సాహితీ పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి దేవులపల్లి రామానుజరావు శతజయంతి పురస్కారానికి ఎంపికయ్యారు. ఆయన ఆర్యశతకం, తిరుమలేశ శతకం, దుర్గా శతకం, కపిలవాయి గేయ ఖండికలు, కంకణ గ్రహణం, కుటుంబ గీత, శ్రీలక్ష్మీపురభజన కీర్తనలు, మహాక్షేత్రం మామ్మిళ్లపల్లి, పాలమూరు జిల్లా దేవాలయాలు, భైరవకోన మహత్యం, భాగవత కథాతత్వం, స్వర్ణ కంకణం, చూతపురి విలాసం, యక్షగానం, తడకనపల్లి రామయ్య కృతులు తదితర వంద పుస్తకాలు రచించారు. వాటిలో ఇప్పటికే 80 పుస్తకాల ప్రచురణ పూర్తయింది. ఆయన 1970లో నాగర్‌కర్నూల్ జాతీయ ఉన్నత పాఠశాలలో తెలుగు అధ్యాపక వృత్తిలో అడుగుపెట్టిన ఆయన పాలెం ఓరియంటల్ కళాశాలలోనూ పని చేస్తూ 1983లో ఉద్యోగ విరమణ చేశారు. ఈ నెల 24న హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ హాలులో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో ఆయన దేవులపల్లి పురస్కారాన్ని అందుకోనున్నారు.

వరించిన పురస్కారాలు

- 1995, జనవరి 16న తెలుగు విశ్వ విద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గవర్నర్ కృష్ణాకాంత్ నుంచి విశిష్ట పురస్కారం.
- 2001 సెప్టెంబర్ 13న బూర్గుల రామకృష్ణారావు ప్రతిభా పురస్కారం
- 2001, నవంబర్ 10న సీపీ బ్రౌన్ సాహిత్య సత్కారం.
- 2004 జనవరి 7న తెలుగు అధికార భాషా సంఘం పురస్కారం
- రాష్ట్ర ఆవిర్భావం తరవాత ఉగాది విశిష్ఠ పురస్కారం
- 2017 ఆగస్టులో దేవులపల్లి రామానుజరావు శతజయంతి పురస్కారం

బిరుదులు

కవితా కళానిధి, పరిశోధన పంచానన, కవి కేసరి.

ఉత్తమ ఉపాధ్యాయుడు మంతటి నారాయణ

అచ్చంపేట : అచ్చంపేట మండలం పల్కపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మంతటి నారాయణ 2016 జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. వచ్చే నెలలో దేశ రాజధాని ఢిల్లీలో వచ్చే నెల ఐదున ఆయన ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. ప్రశంసాపత్రంతో పాటు రూ.50 వేల నగదును బహుమతిగా స్వీకరించనున్నారు. రాష్ట్రంలో ప్రాథమిక విద్య నుంచి నలుగురు, ఉన్నత విద్య నుంచి ముగ్గురు మొత్తం ఏడుగురు ఉపాధ్యాయులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వారిలో ఉమ్మడి మహబూబ్‌నగర్ నుంచి ఒకే ఒక్కరుగా మంతటి నారాయణ ఉండడంపై విద్యావేత్తలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతం మన్ననూర్ గ్రామానికి చెందిన నారాయణ ఉపాధ్యాయ వృత్తిలో అలుపెరుగని సేవలందించి జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికవడంతో జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తెచ్చింది.

అవార్డుల నారాయణ

పెద్దతాండ్ర పాడులో 1988లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించిన నారాయణ ఇప్పటివరకు దాదాపు 20కి పైగా అవార్డులను సొంతం చేసుకున్నారు.

1. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు - 2008
2. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు -2012
3. మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు - 2010
4. సేవా మిత్ర లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు -2012
5. గురు బ్రహ్మ లైఫ్‌టైం అచీవ్‌మెంట్ స్టేట్ అవార్డు -2013
6. సేవారత్న లైఫ్‌టైం అచీవ్‌మెంట్ స్టేట్ అవార్డు - 2014
7. ఇందిరా ప్రియదర్శిని నేషనల్ అవార్డు - 2012
8. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవా పురస్కారం అవార్డు - 2012
9. గ్లోబల్ పీస్ అవార్డు - 2013
10. నేషనల్ ఇంటిగ్రేషన్ అవార్డు -2013
11. సర్వేపల్లి పురస్కారం - 2014
12. మథర్ థెరిస్సా నేషనల్ అవార్డు - 2014
13. విద్యా శిరోమని అవార్డు -2015
14. ఎంవీఎల్‌టీ ట్రస్ట్ లైఫ్‌టైం అచీవ్‌మెంట్ గోల్డెన్ పికాక్ అవార్డు - 2015
15. గురుదేవోభవ లైఫ్‌టైం అచీవ్‌మెంట్ నేషనల్ అవార్డు - 2015

బాధ్యతతో పనిచేయాలి



మంతటి నారాయణ : ఉపాధ్యాయులు బాధ్యతతో పనిచేసి నాణ్యమైన విద్యనందించినప్పుడే విద్యార్థుల తల్లి దండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం ఏర్పడుతుంది. అందుబాటులో ఉన్న వనరులతో పాటు విద్యాభిమానుల సహకారం తీసుకొని పాఠశాలల్లో సౌకర్యాలను సమకూర్చుకుంటే బాగుంటుంది. ప్రభుత్వం అందిస్తున్న వివిధ శిక్షణలు, వసతులను సద్వినియోగం చేసుకొని అంకిత భావంతో పని చేస్తే విద్యార్థులో చదువుపై ఆసక్తి పెంపొందుతుంది.

వికసించిన 'పద్మ'ం



- సింగోటం సీఎస్‌సీ నిర్వాహకురాలికి కేంద్ర పురస్కారం
- ఒక నెలలో మూడు కోట్లకు లావాదేవీలు

సింగోటం (కొల్లాపూర్ రూరల్) : కొల్లాపూర్ మండలంలోని సింగోటం గ్రామ పంచాయతీ కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ)కు దేశవ్యాప్త గుర్తింపు లభించింది. అత్యధిక లావాదేవీలను నిర్వహించినందుకు నిర్వాకురాలు పద్మ డిజిటల్ ఎక్స్‌లెన్సీ అవార్డుకు ఎంపికయ్యారు. ఆమె మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

వేలిముద్రల ద్వారా..

సర్పంచ్ ఇమ్మిడి శెట్టి వెంకటస్వామి సహకారంతో గ్రామ పంచాయితీ కార్యాలయంలోనే సీఎస్‌సీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం ద్వారా సింగోటం గ్రామస్థులతో పాటు ఇతర గ్రామాల ప్రజలు వేలిముద్ర, ఆధార్ ద్వారా లావాదేవీలు నిర్వహించారు. పింఛన్లు, బ్యాంకు ఖాతాల నిర్వహణ, నగదు జమ, చెల్లింపులు, ఉపాధి వేతనాలు తదితర లావాదేవీలను ఆన్ లైన్లో నిర్వహించేందుకు ఈ కేంద్రం సహకరిస్తోంది. ఇలా ఒక్క నెలలోనే మూడు కోట్ల లావేదేవీలు నిర్వహించి రికార్డు సృష్టించారు. తక్కువ సమయంలో మొత్తం నాలుగున్నర కోట్ల లాదేవీలు నిర్వహించి కేంద్రం నిర్వహణలో దేశంలోనే అత్యున్నత స్థాయిలో ఇలిచారు. ఈ నేపథ్యంలో వారి సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం నిర్వాకురాలు పద్మను జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపిక చేశారు. కేంద్ర మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఐదుగురు మహిళల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామానికి చెందిన పద్మ ఒకరు కావడంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. 'దేశంలోనే నెంబర్ వన్' శీర్షికన గతంలో 'ఆంధ్ర జ్యోతి' ప్రచురించిన కథనాన్ని ఢిల్లీలోని సభా స్థలి వద్ద ప్రదర్శించినట్లు నిర్వాహకులు తెలిపారు.

చాలా సంతోషంగా ఉంది

గ్రామస్థుల ఇబ్బందులు తొలగించేందుకు గ్రామ పంచాయితీ కార్యాలయంలోనే సీఎస్‌సీ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. ఈ కేంద్రం నుంచి గ్రామ ప్రజలకే కాకుండా బయటి ప్రాంతాల ప్రజలకు ఉచితంగా సేవలు అందుతున్నాయి. మా సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పురస్కారాన్ని అందించడం సంతోషంగా ఉంది. కేంద్రాలను ప్రోత్సహించేందుకు ఇంటర్‌నెట్ బిల్లులను, నిర్వహణ ఖర్చులను ప్రభుత్వం భరించాలి.

- ఇమ్మిడి శెట్టి వెంకటస్వామి, సర్పంచ్, సింగోటం

డాక్టర్ వి.జయప్రకాష్ కు.. దాశరథి పురస్కారం



పెద్దకొత్తపల్లి : మండలంలోని దేవల్‌తిర్మలాపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ వన్నోజు జయప్రకాష్ దాశరథి రంగాచార్య స్మారక పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ నెల 24న సుదరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలగాణ సాహితీ అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ నందిని సిధారెడ్డి చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకోనున్నారు. ఈ మేరకు ఆయనుకు తెలంగాణ తెలుగు సాహితీ అకాడమీ నుంచి ఆహ్వానపత్రం అందింది.

నిరు పేద రైతు కుటుంబం

ప్రస్తుతం మెదక్ జిల్లా రేగోడు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో తెలుగు పండిట్‌గా పని చేస్తున్న ఆయన పేద రైతు కుటుంబంలో జన్మించారు. ఆయన తల్లి దండ్రులు అలివేలమ్మ, వేణుగోపాల్. జయప్రకాష్ స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఐదవ తరగతి వరకు చదువుకున్నారు. ఆరు నుంచి పదో తరగతి వరకు పెద్దకొత్తపల్లిలో చదివారు. హైదరాబాద్‌లోని తెలంగాణ సరస్వత పరిషత్ ప్రాచ్య కాళాశాలలో ఇంటర్ మీడియట్‌లో చేరిన ఆయన ఎంఏ వరకు అక్కడే చదువుకున్నారు. తెలుగు పండిట్ శిక్షణను కూడా అక్కడే పూర్తి చేశారు.

దాశరథిపై విస్తృత పరిశోధన

వన్నోజు జయప్రకాష్ దాశరథి రంగాచార్యపై పలు రచనలు చేశారు. దాశరథి సాహిత్య జీవిత ప్రస్థానం అంశంపై పరిశోధన చేసి పీహెచ్ డీ పట్టా అందుకున్నారు. విశాలాంధ్ర ప్రచురణాలయం సంపాదకులు ఎటుకూరి ప్రసాద్, ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, కేతు విశ్వనాథరెడ్డిల స్పూర్తితో దాశరథి రంగాచార్య నవలల పరిచయం, పరిశీలనపై పుస్తకాన్ని వెలువరించారు. తెలుగు మహాసభల సందర్భంగా తెలుగు అకాడమీ వారికి దాశరథి రంగాచార్య మోనోగ్రాఫ్‌ను కూడా రచించారు.

గ్రామస్థుల హర్షం

వన్నోజు జయప్రకాష్ దాశరథి రంగాచార్య పురస్కారానికి ఎంపికైన సందర్భంగా గ్రామ సర్పంచ్ వి.సత్యం, గ్రామస్థులు, స్నేహితులు, సన్నిహితులు హర్షం ప్రకటించారు. తల్లిదండ్రులు అలివేలు, వేణుగోపాల్ సంతోషం వ్యక్తం చేశారు.

ద్విచక్రవాహనాలు ఢీ ఇద్దరికి తీవ్రగాయాలు


గాయపడిన నవీన్

ఖిల్లాఘనపురం: మండల పరిధిలోని పర్వతాపురం శివారులో గల జాలుబావి సమీపంలో ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల మేరకు.... పర్వతాపురం గ్రామానికి చెందిన పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ద్విచక్రవాహనంపై హైదరాబాద్ వెళ్లేందుకు గ్రామం నుంచి పయనమయ్యాడు. ఘనపురం నుంచి ఇదే గ్రామానికి చెందిన గొల్లనవీన్‌కుమార్ అతని స్నేహితులతో కలిసి బైక్ పై వస్తున్నాడు. జాలుబావి సమీపంలో ఎదురెదురుగా ద్విచక్రవాహనాలు ఢీ కొట్టడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. శ్రీనివాస్‌రెడ్డికి తొడ భాగంలో ఎముక విరిగిపోగా నవీన్‌కుమార్‌కు కుడి పాదం పూర్తి విరిగిపోయింది. చికిత్స నిమిత్తం ఇరువురిని మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

తిమ్మాజిపేట తహసీల్దారుకు హరితమిత్ర అవార్డు


ఆర్‌డీవో చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న తహసీల్దారు సుదర్శన్‌రెడ్డి

తిమ్మాజిపేట: స్థానిక తహసీల్దారు సుదర్శన్‌రెడ్డికి నాగర్‌కర్నూల్ ఆర్‌డీవో శ్రీనివాసులు హరితమిత్ర అవార్డును అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరిహారం కార్యక్రమంలో చురుకుగా పాల్గొని మొక్కలు నాటడంలో కృషి చేసినందకుగాను అటవీశాఖ అధికారులు ఈ అవార్డును ఆర్‌డిఓ చేతుల మీదుగా ఇప్పించారు. తహసీల్దారుగా వచ్చిన కొద్ది నెలల్లోనే ఆయనకు ఈ అవార్డు రావడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, కార్యాలయ అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. హరిత హారంలో మొక్కలు నాటి, తనకు ఈ అవార్డు రావడంలో సహకరించిన మండల ప్రజలకు, అధికారులకు, ప్రజాపతినిధులకు సుదర్శన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ఎంప్లాయీస్ యూనియన్ రిలే నిరాహార దీక్ష

వనపర్తిటౌన్: ఆర్‌టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్‌టీసీ డిపో ముందు రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యుఎఫ్ డిపో కార్యదర్శి జేవి. స్వామి రీజనల్ నాయకులు శ్రీకృష్ణలు మాట్లాడుతూ 1.4.2017 నుంచి రావాల్సిన పేస్కేల్ వెంటనే అమలు చేయాలని పేస్కేల్ జరిగే లోపల ఐఆర్ 30శాతం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆర్‌టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరారు. గత నాలుగు సంవత్సరాల నుంచి ఇవ్వాల్సిన యూనిఫాం వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో రవి, తిరుపతి, వివి రెడ్డి, సివి. రెడ్డి, నాగయ్యలు పాల్గొన్నారు.



దీక్షలో కూర్చున్న ఆర్‌టీసీ కార్మికులు

ఆంధ్రజ్యోతి
జడ్చర్ల
5
మహబూబ్‌నగర్ ♦ బుధవారం 23 ఆగస్టు 2017
జడ్చర్ల । నవాబ్‌పేట । బాలానగర్ । రాజాపూర్ । మిడ్జిల్

నేడు పీఆర్టీయూ మండల సమావేశం

జడ్చర్ల: పట్టణంలోని భవానీ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం సాయంత్రం 4గంటలకు పీఆర్టీయూ మండల సమావేశాన్ని నిర్వహించతలపెట్టినట్లు యూనియన్ జడ్చర్ల శాఖ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి యూనియన్ సభ్యులు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

బోరు డ్రిల్లింగ్ పనులు ప్రారంభం

మిడ్జిల్: మిడ్జిల్ గ్రామ పంచాయతీ మర్లాబావితండాలో మంగళవారం బోరు డ్రిల్లింగ్ పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి ప్రారంభించారు. జీపీ నిధుల ద్వారా పనులను చేపట్టినట్లు అల్వాల్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతి, రాజు, శ్రీను, చందు, దీప్లానాయక్, చంద్రనాయక్, మత్ర, శక్రు తదితరులున్నారు.

సినిమా గైడ్

వెంకటరమణ: లై
దేవి : జయ జానకి నాయక
రాఘవేంద్ర : నేనేరాజు నేనేమంత్రి
శ్రీనివాస : ఫిదా

● ఇంటర్వ్యూ

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

● గ్రంథాలయ అధికారి వెంకటేష్



నవాబ్‌పేట : మండల కేంద్రంలో పాఠకులకు ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని మెరుగుపరిచి తనవంతుగా అభివృద్ధి చేస్తానని గ్రంథాలయ అధికారి వెంకటేష్ 'ఆంధ్రజ్యోతి'కిచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

నేటి కంప్యూటర్‌యుగంలో గ్రంథాలయాల పాత్ర తగ్గిపోతుంది కదా.?

కంప్యూటర్ యుగంలో కూడా పాఠకులు గ్రంథాలయాలను ఆదరిస్తున్నారు. ప్రముఖ దినపత్రికలు, ప్రముఖుల జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంచాం.

గ్రంథాలయాల పట్ల పాఠకుల స్పందన ఏవిధంగా ఉంది.?

నిత్యం గ్రంథాలయానికి 300ల నుంచి 400ల మంది దాకా పాఠకులు వచ్చి వెళుతున్నారు. అన్ని గ్రామాల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నాం. త్వరలో మరిన్ని గ్రంథాలయాలు ఏర్పాటు చేసేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతా.

ఎలాంటి పుస్తకాలు ఉన్నాయి.?

గ్రంథాలయంలో ప్రముఖులకు సంబంధించిన జీవిత చరిత్రలు, స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రలు, దేశ, రాష్ట్ర జిల్లా చరిత్ర పుస్తకాలు, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి.

గ్రంథాలయంలో పాఠకులకు సరిపడా గదులు లేవు కదా.?

అవును. వాస్తవమే. గ్రంథాలయంలో అదనంగా గదులు ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాను. స్థానిక నేతలు స్పందించి అదనపు గదులు కేటాయిస్తే బాగుంటుంది.

ఘనంగా పోచమ్మ బోనాలు

● గ్రామాల్లో పండుగ వాతావరణం

జడ్చర్ల: జడ్చర్ల గ్రామపంచాయతీలోని కావేరమ్మపేటలో పోచమ్మదేవత బోనాల ఉత్సవాలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కొంగళిమోహన్‌రాజ్ ఆధ్వర్యంలో జడ్చర్ల, కావేరమ్మపేట గ్రామాల్లోని పలు కాలనీల నుంచి మహిళలు పెద్దఎత్తున బోనాలతో భారీ ఊరేగింపుగా పోచమ్మ దేవాలయానికి వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆలయంలో టీటీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారుర. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రాజాపూర్‌లో : మండలంలోని ముదిరెడ్డిపల్లి, రాయపల్లి, రంగారెడ్డిగూడెం గ్రామాల్లో మంగళవారం పోచమ్మ



రాజాపూర్ మండలం నందిగామలో బోనాలతో మహిళలు



జడ్చర్లలో బోనాలతో వస్తున్న మహిళలు

బోనాలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు బోనాలతో ఆలయాలకు వెళ్లి మొక్కులు తీర్చుకొని నైవేద్యాలు సమర్పించుకున్నారు. ఉత్సవాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, పార్టీల నాయకులు పాల్గొని బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.

మిడ్జిల్‌లో : మండలంలోని చిల్వేర్ గ్రామంలోని గజ్జెల పాపమ్మ బోనాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు బోనాలతో ఆలయానికి వెళ్లి మొక్కులను తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సురేందర్‌గౌడ్, ఉప సర్పంచ్ సత్యంగౌడ్, నాయకులు అశోక్, వీరేష్, రామస్వామి, సుధాకర్, రాజమల్లయ్య, శంకర్‌య్య, రాములు తదితరులున్నారు.

మెప్మా ఆధ్వర్యంలో ఈఎన్‌టీ వైద్య శిబిరం

జడ్చర్ల: మెప్మా ఆధ్వర్యంలో ఎస్వీఎస్ ఆసుపత్రి సౌజన్యంతో పట్టణంలోని వంశీ సీబీసీసీ ఆసుపత్రిలో మంగళవారం ఈఎన్‌టీ వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని మెప్మా పీడీ గోపాల్ ప్రారంభించారు. పట్టణ మహిళా సంఘం సభ్యులకు ఈఎన్‌టీకి సంబంధించిన వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు చైతన్య, లత, సభ్యులు యాదమ్మ, సునీత, సరిత, లక్ష్మీ, పద్మ, జ్యోతి, శ్వేత, శ్రీలత, మెప్మా అధికారులు రాజేశ్, శివకుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'గీతాంజలి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి'

నవాబ్‌పేట: మండల కేంద్రంలోని గీతాంజలి పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని శ్రావణి ఈనెల 2న అదే పాఠశాల బస్సుకింద పడి కాలు విరిగిపోయినా యాజమాన్యం నేటివరకు స్పందించలేదని వెంటనే డీఈఓ స్పందించి పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని దళిత బహుజన ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకుడు రాంచంద్రయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో గీతాంజలి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వారు కరపత్రాన్ని విడుదల చేశారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ

జడ్చర్ల: టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడ్గల్ యాదయ్య కుమార్తె విశ్వవాణి జయంతి సందర్భంగా విశ్వవాణి సేవాసంస్థ ఆధ్వర్యంలో జడ్చర్ల హౌజింగ్‌బోర్డులోని ఆర్ఎస్‌డబ్ల్యూఏ వయోవృద్ధుల ఆశ్రమంలో మంగళవారం వృద్ధులకు దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీశంకర్‌నాయక్, జడ్పీటీసీ జయప్రద, కోఆప్షన్‌సభ్యుడు ఇమ్ము, సర్పంచ్ బుక్కవెంకటేశ్, సీఐ గంగాధర్, రాములు, గోవర్దన్‌రెడ్డి, సీతారాంఝూవర్, చాంద్‌ఖాన్, శివకుమార్ తదితరులు ఉన్నారు.

డ్రైనేజీ పనుల పరిశీలన

మిడ్జిల్: మండల కేంద్రంలో పశువైద్యశాల పక్కన నిర్మించిన డ్రైనేజీ కాల్వను మంగళవారం పీఆర్ ఏఈ రాంసింగ్ పరిశీలించారు. గతంలో రోడ్లపై మురుగునీరు పారేదని, డ్రైనేజీ నిర్మాణంతో ప్రజల ఇబ్బందులు తీరాయని పేర్కొన్నారు. ఆయన వెంట నాయకులు అల్వాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దు

● జడ్పీ సీఈఓ కొమురయ్య
● జడ్చర్ల ఎంపీడీఓ కార్యాలయం తనిఖీ



ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది హాజరు రిజిష్టర్‌ను పరిశీలిస్తున్న జడ్పీ సీఈఓ కొమురయ్య

జడ్చర్ల: విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని మహబూబ్‌నగర్ జడ్పీ సీఈఓ కొమురయ్య సూచించారు. జడ్చర్ల మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని మంగళవారం ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని రిజిష్టర్లు, అటెండెన్స్ రిజిష్టర్ తదితర వాటిని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ సూపరింటెండెంట్‌ను సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. అలసత్వం వహించిన సిబ్బందికి చార్జి మెమోలను జారీ చేశామన్నారు. ఉమ్మడి జిల్లాలో పనులు బాగానే జరుగుతున్నాయన్నారు. పెండింగ్ పనులపై సమీక్ష నిర్వహించామని వివరించారు. హరితహారం కార్యక్రమంలో జిల్లాలోనే జడ్చర్ల మొదటి స్థానంలో ఉందని అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మున్నీ ఉన్నారు.

తమ్ముని అంత్యక్రియల్లో అన్న అకస్మిక మృతి

● గ్రామంలో విషాదఛాయలు

బాలానగర్: మండలంలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం తమ్ముని అంత్యక్రియల్లో అన్న అకస్మికంగా మృతి చెందాడు. గ్రామానికి చెందిన కుంబం కృష్ణయ్య(36) సోమవారం తన ఇంట్లో అకస్మికంగా మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి అన్న అంజయ్య(38) మంగళవారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించాడు. అంత్యక్రియల్లో అన్నీ తానై వ్యవహరించాడు. అయితే, చివరిక్షణంలో అంజయ్య తమ్ముని మరణాన్ని తట్టుకోలేక కుప్పకూలి మరణించాడు. ఒకే ఇంట్లో ఇద్దరి మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. అంజయ్యకు భార్య, ముగ్గురు ఆడపిల్లలు, ఓ కుమారుడు ఉన్నారు. అలాగే, కృష్ణయ్యకు భార్య ఓ కుమారుడు, ఓ కూతురు ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు.

నల్లబ్యాడ్జీలతో అధ్యాపకుల నిరసన

జడ్చర్ల: కేంద్ర ప్రభుత్వం 7వ పేకమిషన్ యుజీసీ స్కేలు, వేతన సవరణను అమలు చేయడంలో చేస్తున్న జాప్యాన్ని నిరసిస్తూ జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అధ్యాపకులు మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించారు. ఏఐఎఫ్‌యుసీటీఓ పిలుపుమేరకు మంగళవారం డిగ్రీ కళాశాల ఆవరణలో మధ్యాహ్న భోజన విరామసమయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జీసీజీటీఏ జిల్లా అధ్యక్షుడు సురేశ్, కళాశాల ప్రిన్సిపాల్ గోవింద్‌భూషణ్, అధ్యాపకులు శ్రీనివాసులు, బీరయ్య, భక్తవత్సల్‌రెడ్డి, అశోక్‌కుమార్, నర్సిములు, శ్రీనివాసరావు, జయపాల్, కృష్ణయ్య, జ్యోతి తదితరులు ఉన్నారు.

జడ్చర్లలో మట్టి గణపతుల పంపిణీ

జడ్చర్ల: వాసవీక్లబ్, వాసవీవనితక్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేశారు. పట్టణంలోని వాసవీకన్యకపరమేశ్వరీ దేవాలయ ఆర్చి వద్ద మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఆనంద్‌స్వామి, వాసవీవనితక్లబ్ అధ్యక్షురాలు కొండూరుశశికళ, మేడిశెట్టిరామకృష్ణ, మంచనపాండయ్య, మల్లికార్జున్, జయకృష్ణ, కండెకృష్ణ, దేవరాజు, పాండురంగయ్య, మంచనగణేష్ తదితరులు పాల్గొన్నారు. పర్యావరణాన్ని రక్షించుకోవడంతో పాటు సంస్కృతిని కాపాడుకునేందుకు ఈ మట్టి గణపతులను పంపిణీ చేసినట్లు వారు వివరించారు.

'సెప్టెంబర్ 1న సామూహిక దీక్షలో పాల్గొనాలి'

నవాబ్‌పేట: జిల్లాలో ఉన్న సీపీఎస్, ఓపీఎస్ ఉద్యోగులు సామూహిక సెలవు పెట్టి సెప్టెంబర్ 1న జిల్లా కేంద్రంలో నిర్వహించే నిరసనలో పాల్గొనాలని టీఎస్‌ఈ సీఎస్ ఈఏ జిల్లా అధ్యక్షుడు సనాతన బాలస్వామి ఉద్యోగ, ఉపాధ్యాయులను కోరారు. మంగళవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ అనంతప్పకు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం నాయకులు సామూహిక సెలవు పత్రాలు అందించారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు గోపాల్, అంజునాయక్, శ్రావణ్, పవన్ కుమార్, రాములు, బాల్‌రాజ్, రియాజ్, బాల్‌నాయక్, భగవంతురాజ్, యాదయ్య, ఆనంద్, తదితరులున్నారు.

బాలానగర్‌లో: సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని బాలానగర్ మండల ఉపాధ్యాయ సంఘాలు ఎంఆర్‌సీ భవనంలో చర్చించి ఏకగ్రీవంగా నిర్ణయించి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. సెప్టెంబర్ 1న అన్ని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు సామూహిక సెలవు పెట్టాలని నిర్ణయించినట్లు పీఆర్టీయూ, జీయూఎస్ ఉపాధ్యాయ సంఘాలు వెల్లడించాయి.

'సాంప్రదాయబద్దంగా జరుపుకుందాం'

జడ్చర్ల: గణేష్ ఉత్సవాలను సాంప్రదాయబద్దంగా జరుపుకుందామని మహబూబ్‌నగర్ డీఎస్పీ భాస్కర్ పిలుపునిచ్చారు. జడ్చర్ల పోలీస్‌స్టేషన్ ఆవరణలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన శాంతి సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. పట్టణంలోని ప్రతి మండపం వద్ద పాయింట్‌బుక్ ఏర్పాటు చేస్తామని, ప్రతిరోజు పోలీసులు వచ్చి చూస్తారన్నారు. మండపాల వద్ద విద్యుత్‌పరంగా చేపట్టాల్సిన జాగ్రత్తలు, అందుకు సంబంధించిన సలహాలు, సూచనలు ఏడీఈ థౌర్యానాయక్ వివరించారు. సమావేశంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, సీఐ గంగాధర్, ఎస్సై లక్ష్మీనరసింహ, విద్యుత్ శాఖ ఏఈ నిరంజన్‌దాస్, సర్పంచ్ బుక్కవెంకటేశ్, నాయకులు పాలాదిరాంమోహన్, కరకల జగ్‌పాల్‌రెడ్డి, ఫసియొద్దీన్, మాలిక్ షాకీర్, జాబేర్, కొంగళిజంగయ్య, ఇమ్ము, కోడ్గల్‌యాదయ్య, సంతోషచారి తదితరులున్నారు.



నవాబ్‌పేటలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై ప్రవీన్‌కుమార్

'శాంతియుతంగా జరుపుకుందాం'

నవాబ్‌పేటలో : వినాయక ఉత్సవాలను గ్రామాల్లో శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై ప్రవీన్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో అఖిలపక్ష నాయకులతో ఆయన శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో యువజన సంఘాలు వినాయక మండపాలను ఇతరులకు ఇబ్బంది కల్గించకుండా నిర్మించాలని, ఉత్సవాల ప్రారంభం నుంచి నిమజ్జనం వరకు ఒకరికొకరు సహకరించుకొని పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. పార్టీల నాయకులు సైతం తమతమ గ్రామాల్లో ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు సహకరించాలన్నారు.



జడ్చర్లలో నిర్వహించిన శాంతి సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ భాస్కర్

విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి : బీజేపీ

ధన్వాడ : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ మండల అధ్యక్షుడు మాకం సురేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా నిర్వహించిన పార్టీ కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించిన కేసీఆర్ మాట మార్చారన్నారు. బీజేపీ సారథ్యంలో సెప్టెంబర్ 17న అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఎగుర వేస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాంచంద్రయ్య, ఉదయభాను, ఉమేష్ కుమార్, మల్లయ్య, గోవర్ధన్ గౌడ్, కంసాన్‌పల్లి నారాయణ, రాజు, విష్ణువర్ధన్ రెడ్డి, బాలయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెలో ఆంధ్రాబ్యాంకు ఉద్యోగులు

ధన్వాడ : తమ సమస్యల పరిష్కారానికి స్థానిక ఆంధ్రాబ్యాంకు ఉద్యోగులు మంగళవారం సమ్మె చేశారు. దీంతో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమ్మెలో మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, మస్తాన్ వలీ, రహమాన్ , చంద్రశేఖర్, ఆషియా బేగం తదితరులున్నారు.

'పాఠశాల సమస్యలను పరిష్కరించాలి'

ధన్వాడ : స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలోని సమస్యలను పరిష్కరించాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు చీరల విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం బీజేవైఎం నాయకులు పాఠశాలలో శిథిలావస్థకు చేరిన తలుపులు, కిటికీలను పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో సతీష్‌గౌడ్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలకు జీయో ట్యాగింగ్

ధన్వాడ : స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నాటిన మొక్కలకు మంగళవారం ప్రత్యేక అధికారి ఎంఏ షహీద్, ఎంపీడీఓ శశికళ జీయో ట్యాగింగ్ చేపట్టారు. కార్యక్రమంలో ఏపీఓ సిద్దేశ్వర్, పంచాయతీ కార్యదర్శులు వెంకటయ్యగౌడ్, జయసుధ, శైలజ, తిరుపతిరెడ్డి, రశ్మిత తదితరులు పాల్గొన్నారు.

'పథకాలను సద్వినియోగం చేసుకోవాలి'

ధన్వాడ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విశ్వ బ్రాహ్మణుల సేవా సంఘం జిల్లా కన్వీనర్ వడ్ల శేఖర్ కోరారు. స్థానిక కాళికామాత ఆలయ ఆవరణలో మంగళవారం నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో శేఖర్ మాట్లాడారు. కార్యక్రమంలో వాసుచారి, మోనాచారి, నారాయణచారి, వెంకట్రాములు, వెంకటయ్య, సురేందర్, జయన్నచారి తదితరులున్నారు.

కొనసాగిన ఎంఆర్ టీకాల పంపిణీ

నారాయణపేట రూరల్ : మండలంలోని ఎక్లాస్‌పూర్, జలాల్‌పూర్, బైరంకొండ, పేరపళ్ల, శాసన్‌పల్లి, కొత్తపల్లి, పిల్లిగుంట్ల, డ్రైవర్ గోపి, రెడ్యానాయక్ తండాల్లో మంగళవారం మిజిల్స్ రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, గోవిందరాజు, గోవిందరావు, బుగ్గేష్, కతలప్ప, శైలజ పాల్గొన్నారు.

దామరగిద్ద : మండలంలోని గడిమున్కన్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో వీహెచ్ సీ ఆధ్వర్యంలో విద్యార్థులకు రూబెల్లా టీకాలు వేశారు. కార్యక్రమంలో అపర్ణ, కళావతి, రాజేశ్వరి, అంజిలమ్మ ఉన్నారు.

కన్నుల పండువగా మహారథోత్సవం

నారాయణపేట రూరల్ : మండలంలోని కోటకొండ శివారులోగల నర్సాపల్లిలో వెలసిన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న రఘుప్రేమతీర్థుల మధ్వారాధనోత్సవాల్లో భాగంగా మంగళవారం మహారథోత్సవం వేడుకలను కన్నుల పండువగా చేపట్టారు. సాయంత్రం కర్నాటక సంగీత విద్వాంసులు రాయిచూర్ శేషగిరి దాసుల గాన కచేరీ నిర్వహించారు. కార్యక్రమంలో కృష్ణమూర్తాచారి, జనార్దన్ రావు, గోవిందరావు, భీంసేనన్‌రావు, శ్రీపాద్, సీతారామారావు, వెంకణాచారి, ప్రాణేషాచారి, ప్రభంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

కోయిలకొండ రూరల్ : స్థానిక గౌని ఆంజనేయస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో శ్రీధర్, వేణు, వీరప్ప, భీమయ్య, బాలయ్యగౌడ్, కేశవులుగౌడ్, నర్సింహులు, కృష్ణయ్య, మల్లప్ప, వెంకటయ్య పాల్గొన్నారు.

డీఏఓకు బీకేఎస్ నాయకుల వినతి

నారాయణపేట టౌన్ : పట్టణంలోని పళ్లా బుజుర్గు శివారులోగల యాద్గీర్ హన్మంతు పొలం నుంచి వెళ్లే కాల్వ ఆక్రమణకు గురైందని బీకేఎస్ ఆధ్వర్యంలో మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో డీఏఓ రాణికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో వెంకోబా, రాంరెడ్డి, ఆశప్ప, విజయ్, కె.వెంకటయ్య, గోపాల్ తదితరులున్నారు.

విద్యుదాఘాతంతో వానరం మృతి

నారాయణపేట టౌన్ : పట్టణంలోని పెట్రోల్ బంక్ దగ్గరున్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుదాఘాతంతో మంగళవారం ఓ వానరం మృతి చెందింది. భజరంగ్‌దళ్ నాయకులు ఆ వానరానికి సంప్రదాయబద్ధంగా పట్టణంలో ఊరేగించి అంత్యక్రియలు నిర్వహించారు.


మృతి చెందిన వానరాన్ని ఊరేగిస్తున్న భజరంగ్‌దళ్ నాయకులు

పెంచిన డిగ్రీ ఫీజులను
ప్రభుత్వమే భరించాలి

- పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ డిమాండ్

నారాయణపేట టౌన్ : డిగ్రీ విద్యార్థులకు పెంచిన ఫీజులను ప్రభుత్వమే భరించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక సబ్‌కలెక్టరేట్ ముందు మంగళవారం నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం సైన్స్ విద్యార్థులకు రూ.7,500, ఆర్ట్స్ విద్యార్థులకు రూ.5,500 పెంచుతూ జీఓను విడుదల చేసిందన్నారు. కేజీ టూ పీజీ ఉచిత విద్య అంటూనే ఫీజులు వసూలు చేయాలని యాజమాన్యాలకు చెప్పడమంటే విద్యార్థులకు మోసం చేయడమేనన్నారు. అలాగే కేజీబీవీలలో మెనూ సక్రమంగా అమలు కావడం లేదన్నారు. రెండేళ్ల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు భాస్కర్, సాయికుమార్, అంజి, గణేష్, రాంరెడ్డి, బాల్‌రాజ్, రవి, నవిత, వసంత, నరేష్, సతీష్, అరవింద్, వీరేందర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న రామకృష్ణ

వినాయక చవితి ఉత్సవాలపై సబ్ కలెక్టర్ సమీక్ష


అధికారులతో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ కృష్ణాదిత్య

నారాయణపేట : వినాయక చవితి ఉత్సవాలకు భారీ బందోబస్తు నిర్వహించాలని సబ్‌కలెక్టర్ కృష్ణాదిత్య సూచించారు. డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డితో పాటు సీఐలతో ఆయన తన కార్యాలయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. డివిజన్ పరిధిలోని ఆయా మండలాల్లోని వినాయక నిమజ్జనాల్లో బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. పేటలో పెద్ద ఎత్తున నిర్వహించే ఉత్సవాలకు పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమీక్షా సమావేశంలో సీఐలు చంద్రశేఖర్‌రెడ్డి, సోమనాథ్, శ్రీనివాస్ ఉన్నారు.

మరికల్ : రానున్న వినాయక చవితి, బక్రీద్ పండులను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్సై జములప్ప సూచించారు. స్థానిక పీఎస్‌లో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉత్సవ కమిటీలు బాధ్యత తీసుకోవాలన్నారు. వినాయక చవితి, బక్రీద్ పండుగలు ఒకే సమయంలో వస్తున్నందున జాగ్రత్తగా ఉండాలన్నారు. అన్ని మతాలను గౌరవించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. సమావేశంలో నాయకులు రామస్వామి, బుచ్చప్ప, రాములు, ముకుందారెడ్డి, తదితరులున్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

నారాయణపేట టౌన్ : స్థానిక జంగిడి గడ్డలోని పోచమ్మ దేవాలయానికి పట్టణవాసులు మంగళవారం బోనాలతో తరలివెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయనను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. అలాగే సుభాష్‌రోడ్‌లో వెలిసిన మద్దిలేశ్వరిమాత జాతర ఉత్సవాలను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు.

ధన్వాడ : స్థానికంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మద్దిలేమ్మ దేవత జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మారుతినగర్ నుంచి కంచుకోట వీధిలోనున్న ఆలయం వరకు ఊరేగింపు చేపట్టారు. కార్యక్రమంలో ఉదయభాను, అరుణశ్రీ, బోగం బాలప్ప, బోగం వెంకట్రాములు, డా. సుదర్శన్ , బోర్ల శివాజీ, పోలప్ప, మాకం సురేందర్, బోర్ల చందు, చంద్రశేఖర్, కాశీనాథ్, కర్లి వెంకటేష్ పాల్గొన్నారు.


పేటలో అమ్మవారికి బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

యువతి అదృశ్యం

నారాయణపేట టౌన్ : పేట మండలం కొత్తపల్లి తండాకు చెందిన మీన(19) ఈనెల 14న కిందిపల్లి తండాలో జాతరకు వెళ్లి అక్కడ తప్పిపోయిందని ఆమె అన్న సునీల్‌నాయక్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుసూదన్ గౌడ్ తెలిపారు.

'పేట'లో పసిడి ధరలు..

పది గ్రాముల బంగారం	రూ.30,100
కిలో వెండి	రూ.40,300

కూరగాయల ధరలు రూపాయల్లో..

టమాట	50	బెండకాయ	40
క్యాప్సికమ్	40	ఆలుగడ్డ	20
పచ్చిమిర్చి	40	చిక్కుడు	60
పాలకూర	40	బీన్స్	60
క్యాబేజీ	40	క్యారెట్	70
వంకాయ	50	చౌళకాయ	40

కేజీవీబీ విద్యార్థినులకు బంగారు పతకం


పతకాలు సాధించిన విద్యార్థినులతో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది

నారాయణపేట టౌన్ : నేషనల్ కరాటే కుంగ్‌ఫూ పోటీలు ఇటీవల జడ్చర్లలో నిర్వహించగా పేట కేజీబీవీ విద్యార్థినులు పాల్గొని బంగారు పతకం సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేత తెలిపారు. మంగళవారం ఆ విద్యార్థినులను ఉపాధ్యాయ సిబ్బంది స్థానిక పాఠశాలలో అభినందించారు. పూజ, మౌని ప్రథమ, స్వరూప ద్వితీయ, జయ తృతీయ బహుమతులు గెలుచుకున్నారన్నారు. కరాటే మాస్టర్ అశోక్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

భక్తిశ్రద్ధలతో అగ్ని గుండం

మరికల్ : స్థానిక మల్లికార్జునస్వామి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున భక్తిశ్రద్ధలతో భక్తులు అగ్నిగుండంలో నడిచారు. అనంతరం స్వామి వారి డోలారోహణం, పార్వతీ కల్యాణం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదం, అన్నదానం చేపట్టారు. నగరేశ్వర దేవాలయంలో భక్తులు భజనలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో జగదీశ్వర్, వీరన్న, షకీరప్ప, శివశంకర్, మల్లికార్జున్, వీరేష్, సాయి రాజేష్ ఉన్నారు.



రుబెల్లా వ్యాక్సినేషనX

అడ్డాకుల: మండలంలోని గౌరిదేవిపల్లి, తుంకిరామయ్యపల్లి గ్రామాలలో మంగళవారం విద్యార్థులకు రుబెల్లా వ్యాక్సినేషనX వేశారు. మండల వైద్యాధికారిని ఝాన్సీరాణి పాల్గొని విద్యార్థులు టీకాలు ఇచ్చారు. రెండు పాఠశాలల్లో కలిసి 49 మంది విద్యార్థులకు టీకాలు ఇచ్చారు. ప్రధానోపాధ్యాయుడు భాస్కర్, ప్రేమ్‌సింగ్, వరలక్ష్మి, లలితమ్మ పాల్గొన్నారు.

మినీ ఇంటర్వ్యూ

గ్రామాభివృద్ధికి కృషిచేస్తా

● పారిజాతమ్మ సర్పంచX , వడ్డెమానX



చిన్నచింతకుంట: మండలంలోనే తమ గ్రామాన్ని ఆదర్శవంతంగా, అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్ళేందుకు శాయశక్తులా కృషి చేస్తానని వడ్డెమానX గ్రామ సర్పంచX చెలిమిళ్ళ పారిజాతమ్మ తెలిపారు.

గత సర్పంచX ఎన్నికల సమయంలో ప్రజలకు మీరిచ్చిన హామీలేవీ?

గ్రామంలో ప్రజల నిరంతరాయంగా తాగునీరు అందిస్తానని హామీ ఇచ్చాను. మురికి కాలువలు నిర్మించేందుకు కృషి చేస్తానని, సిమెంటు రోడ్లు వేయిస్తానని హామీ ఇచ్చాను.

ఇచ్చిన హామీలను ఎంత వరకూ నెరవేర్చారు?

2 లక్షల వ్యయంతో ముస్లిం, ఎస్సీ వార్డుల్లో డ్రైనేజీలను నిర్మించాం. వడ్డెమానX లో రూ. 5లక్షల వ్యయంతో సిమెంటు రోడ్ల వేయించాను. తాగునీరు అందించేందుకు గానూ పెద్దవడెమానX లో బోరు, పైప్‌లైనX , అదేవిధంగా చిన్నవడ్డెమానX లోనూ రెండు కొత్తబోర్లు, పైప్‌లైనX వేయించా.

కొత్త పనుల కోసం ప్రభుత్వానికి నివేదక పంపించారా?

వ్యక్తిగత మరుగుదొడ్లు దాదాపు 50 వరకు రెండు వడ్డెమానX లల్లో నిర్మించాం. కానీ లబ్ధిదారులకు నేటికీ బిల్లులు రాలేదు. దీంతో మిగతావారు కూడా నిర్మించుకునేందుకు జంకుతున్నారు. దీనికోసం గ్రామంలో అదనంగా మరుగుదొడ్లు కావాలని ప్రతిపాదనలు పెట్టాను.

చిన్న వడ్డెమానX లో పాఠశాల వద్ద కంచెలేని ట్రానX స్ఫార్మర్ ఎప్పుడు తొలగిస్తారు?

పాఠశాల పక్కనే ట్రానX స్ఫార్మర్ ఉందని, భయంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గతంలో ఆంధ్రజ్యోతి అనేక కథనాలను ఇచ్చింది. అయితే అక్కడి నుంచి మార్చేందుకు కరెంటు సామాగ్రి అవసరం ఉంది. ఈ విషయం ఏఈ, లైనX మెనX ల దృష్టికి తీసుకెళ్లాను. ఎవరూ పట్టించుకోవటం లేదు.

ఉన్ని సహకార సభ్యులతో ఏడీ సమావేశం

భూత్పూర్: గ్రామంలోని ఉన్ని కార్మికులు రెండు సంఘాల్లో సభ్యత్వ నమోదు చేసుకోవడం వల్ల సమస్యలు ఏర్పడుతాయని జిల్లా చేనేత జౌళి పారిశ్రామిక శాఖల అదనపు సంచాలకులు తిరుమలరావు అన్నారు. మంగళవారం రెండు సంఘాల సభ్యులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంఘాల్లో సభ్యత్వం ఉండడం వల్ల రేపు జరుగబోయే ఎన్నికల్లో సమస్యలు ఎదురవుతాయన్నారు. ఈ నెల 21తో ఈ రెండు ఉన్ని సహకార సంఘాలకు పాలక వర్గాల పదవి కాలం పూర్తైందని ఏడీ తిరుమలరావు తెలిపారు. ఎవరికి చెప్పకుండా సమావేశం ఏర్పాటు చేశారంటూ కొంత మంది అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు వీరస్వామి, రాజు, చెన్నమ్మ, ఆనంద్, నరేందర్, ఆగిరిసత్యం, బాలరాజు, వీరితో పాటు కార్మికులు పాల్గొన్నారు.

సామరస్యంగా వినాయక ఉత్సవాలు నిర్వహించాలి

భూత్పూర్: వినాయకచవితి ఉత్సవాలను సామరస్యంగా నిర్వహించుకోవాలని ఎస్సై శ్రీనివాస్ సూచించారు. మంగళవారం మండలంలోని అమిస్తాపూర్‌లో ఉత్సవాల గురించి గ్రామస్థులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనర్థాలు జరుగకుండా అందరు సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సంగీత, ఉపసర్పంచు కెంద్యాల వెంకటేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ



భూత్పూర్‌లో బోనాలతో బయల్దేరిన మహిళలు

భూత్పూర్: మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం బోనాల పండుగ వైభవంగా నిర్వహించుకున్నారు. తాటిపర్తి, తాటికొండ, కొత్తమొల్గర, పాతమొల్గర, పోతులమడుగు, హస్నాపూర్, శేరిపల్లి-హెచX .నర్సింగాపూర్, కొత్తూరు మొదలైన గ్రామాల్లో పండుగ సందడి కనిపించింది. ఆయా గ్రామాల్లో వీధుల వెంబడి వేపాకు తోరణాలు, డప్పులు, మేలతాళాలతో పోచమ్మతల్లి దేవాలయాలకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. పోతులమడుగు గ్రామంలో పోతురాజు విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జిల్లా మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు మానెమోని సత్యనారాయణ, ఎంపీపీ సుకన్య, జెడ్పీటీసీ చంద్రమౌళి, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రైవేట్ ఎలక్ట్రీషియనX లకు పథకాలను అందించాలి

దేవరకద్ర: జిల్లాలో పని చేస్తున్న ప్రైవేట్ ఎలక్ట్రీషనX వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గణేష్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం భవననిర్మాణ, ఇతరనిర్మాణ రంగాలలో సంక్షేమ పథకాలు నేటికి సక్రమంగా అమలు చేయడం లేదని ప్రభుత్వం వెంటనే స్పందించి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందించే విధంగా చూడాలని కోరారు. శేఖర్, రాంచందర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన ఐఎఫ్‌టీయూ నాయకులు

సీసీకుంట: బీడీ కార్మికుల ఇండ్ల దరఖాస్తుల్లో కఠినమైన నిబంధనలను తొలగించి, కార్మికులకు సులభంగా ఇళ్లు మంజూరయ్యే విధంగా చేస్తూ, ఇంటి నిర్మాణానికి 5లక్షలు పెంచాలని మంగళవారం హైద్రాబాద్‌లో కేంద్ర కార్మిక శాఖా మంత్రి బండారు దత్తాత్రేయను కలిసి వినతి పత్రం అందజేసినట్లు ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు దేవదానం తెలిపారు.

'భూ సర్వేకు రైతులు సహకరించాలి'

దేవరకద్ర: వివిధ గ్రామాల్లోని రెవెన్యూ అధికారులు భూ సర్వేకువచ్చిన్నప్పుడు ఆయా గ్రామాల రైతులు సహకరించాలని తహసీల్దార్ చిన్నకిష్టన్న అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని లక్ష్మిపల్లి గ్రామంలో రెవెన్యూ అధికారులు భూ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించి రైతులయొక్క పాస్‌పుస్తకాల తప్పోప్పులను నమోదు చేసుకుంటున్నారు.

వినాయక ఉత్సవాల్లో

నిబంధనలు తప్పనిసరి

- పాటించకుంటే చర్యలు తప్పవంటున్న పోలీసులు
- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు

అడ్డాకుల: వినాయక చవితి ఉత్సవాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్‌శాఖ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోంది. ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసే గణేష్ ఉత్సవాలపై ముందుగానే నజర్‌పెట్టారు. పోలీసులు మండలస్థాయిలో పీస్‌కమిటీలు ఏర్పాటు చేసి నియమ నిబంధనలు తెలియజేస్తున్నారు. వివిధ గ్రామాల్లో ఉత్సవాలు నిర్వహించే యువకులు, కమిటీలను పోలీస్‌స్టేషనX కు పిలిపించుకొని మార్గనిర్దేశం చేస్తున్నారు. గణేష్ ప్రతిష్టాపన చేసే ప్రతి ఒక్కరు ముందస్తుగా పోలీస్‌స్టేషనX లో అనుమతి తీసుకునే విధంగా చొరవ తీసుకుంటున్నారు. ఇందు కోసం ముందుగా రూపొందించిన ప్రొఫార్మా(అనుమతి దరఖాస్తు) ప్రకారం నిర్వాహకులు అనుమతి పొందుతున్నారు. అనుమతి లేకుండా ఉత్సవాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామనడంతో ఉత్సవ కమిటీలు పోలీస్‌స్టేషనX ద్వారా అనుమతి పొందుతున్నాయి. ఉత్సవాలు ఎన్ని రోజులు నిర్వహించేది, వినాయక విగ్రహ ఊరేగింపు మార్గం మొదటనే సూచించి ఆయా గ్రామాల వారు అనుమతులు పొందుతున్నారు.



అడ్డాకులలో ఉత్సవాల నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎస్సై

నిబంధనలు ఇవి...

1. మండపాల వద్ద డీజేలు ఏర్పాటు చేయొద్దు.
2. మైకు ఏర్పాటు చేసుకునే వారు రోజుకు రూ. 75 చొప్పున ముందుగానే మీ సేవా కేంద్రంలో చలానా రూపంలో చెల్లించాలి.
3. ప్రభుత్వ స్థలాల్లో మండపాలు ఏర్పాటు చేస్తే గ్రామ పంచాయతీ ద్వారా అనుమతి పొందాలి.
4. అగ్ని ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి మండపం వద్ద డ్రమ్ములలో నీళ్లు సిద్ధంగా ఉంచుకోవాలి.
5. పోలీసులు రూపొందించిన అనుమతి పత్రం (ప్రొఫార్మా) నింపి పర్మీషనX పొందాలి.
6. మండపాల వద్ద ఏవైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే పోలీసుల అనుమతి పొందాలి.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

వినాయక ఉత్సవాలు నిర్వహించే వారు కచ్చితంగా నిబంధనలు పాటించాలి. లేదంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. శాంతి భద్రతలకు విఘాతం కల్గకుండా ఉత్సవాలు నిర్వహించుకోవాలని కోరుకుంటున్నాం.

-మధుసూదన్, ఎస్ఐ, అడ్డాకుల

డిగ్రీ కళాశాల కోసం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



డీటీకి వినతిపత్రమిస్తున్న నాయకులు

దేవరకద్ర: నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింగ్‌యాదవ్, ఉపాధ్యక్షుడు ఎగ్గని నర్సింహులు మాట్లాడుతూ డిగ్రీ కళాశాల లేకపోవడంతో పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల లేకపోవడం సిగ్గుచేటన్నారు. మండలంలో డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లి చదుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దేవరకద్ర నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని పేర్కొన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని అన్నారు. అనంతరం ఉప తహసీల్దార్ సిరాజ్జునX కు కళాశాల ఏర్పాటుకై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గట్టుమల్లేష్, మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, సాయిరాజ్, యజ్ఞభూపాల్‌రెడ్డి, శేఖర్, మల్లేష్, ఊశన్న, ఆంజనేయులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై శ్రీనివాస్‌కు సన్మానం



ఎస్సై సన్మానిస్తున్న పోలీస్‌శాఖ,అడ్డాకుల ప్రజలు

అడ్డాకుల: ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ అడ్డాకుల మండలానికి అందించిన సేవలు పోలీస్‌శాఖకే గర్వకారణమని పలువురు నాయకులు కీర్తించారు. అడ్డాకుల ఎస్సైగా పని చేస్తు ఈ మధ్యే భూత్పూర్ ఎస్సైగా బదిలీపై వెళ్లిన శ్రీనివాస్‌గౌడ్‌ను సోమవారం రాత్రి స్థానిక పోలీస్‌స్టేషనX ఆవరణలో మండల ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడారు. అడ్డాకుల ఎస్సైలుగా వచ్చిన ప్రతి అధికారి చక్కటి సేవలు అందించారని అందులో శ్రీనివాస్‌గౌడ్ మరింత ప్రత్యేకతను చాటుకున్నారని వక్తలు కొనియాడారు. విధి నిర్వాహణలో అకింత భావంతోపని చేస్తూనే మరో వైపు సామాజిక సేవా కార్యక్రమాలు అందించారని కొనియాడారు. జడ్చర్ల రూరల్ సీఐ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ పోలీస్‌శాఖలో సాంకేతికతను అందిపుచ్చుకొని శ్రీనివాస్‌గౌడ్ మెరుగైన సేవలను అందించి అడ్డాకుల పోలీస్‌స్టేషనX ను జిల్లాలోనే ఉన్నత స్థానంలో నిలిపారన్నారు. అనంతరం మండలానికి చెందిన నాయకులు గ్రామాల వారిగా శ్రీనివాస్‌గౌడ్‌ను పూల మాలలు, శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కోఆప్షనX సభ్యుడు మహమూద్, మాజీఎంపీపీ బగ్గి కృష్ణయ్య, దేవరకద్ర ఎస్సై అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలను దర్శించుకున్న ఎమ్మెల్సీ

అలంపూర్: జోగుళాంబదేవి, బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయాలలో మంగళవారం కర్నూలు ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డికుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అధికారి చంద్రయ్యాచారి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.

సినిమా గైడ్



రాఘవేంద్ర : లై

కూరగాయల ధరలు

రూపాయల్లో..



పచ్చిమిర్చి	30	కాకరకాయ	40
టమాట	40	చౌవులకాయ	30
వంకాయ	40	ఆలుగడ్డ	30
చిక్కుడు	60	ఉల్లిగడ్డ	20
బెండకాయ	40	క్యాప్సికమ్	40
బీరకాయ	40	దొండకాయ	40

ఆంధ్రజ్యోతి

మక్తల్

8

మహబూబ్‌నగర్ ♦ బుధవారం 23 ఆగస్టు 2017

మక్తల్ । ఊట్కూరు । నర్వ । మాగనూరు । కృష్ణ । కోస్గి । మద్దూరు

నేడు మక్తల్ మండల సమావేశం

మక్తల్: మక్తల్ మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 10:30గంటలకు పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కోళ్ల పద్మమ్మ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీఓ విజయనిర్మల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు సకాలంలో హాజరు కావాలని ఆమె కోరారు.

మక్తల్
వెంకటరమణ: డీజే దువ్వాడ జగన్నాథమ్
రాఘవేంద్ర : దంగల్
మద్దూర్
సత్యనారాయణ : లై
కోస్గి
శ్రీలక్ష్మి : లై

మిషన్ కాకతీయ పనులు నిలిపివేత

పోతిరెడ్డిపల్లిలో పనులను అడ్డుకున్న యువకులు

కోస్గి రూరల్: మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం మిషన్ కాకతీయ పనులను ఆ గ్రామ యువకులు అడ్డుకున్నారు. పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ మట్టిని వ్యవసాయ పొలాలకు తరలించకుండా ఇటుక బట్టీలకు అమ్ముకుంటున్నారని వారు ఆరోపిస్తూ పనులను అడ్డుకున్నారు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్ అలివేలను వివరణ కోరేందుకు ప్రయత్నించగా మిషన్ కాకతీయ టెండర్‌దారుడు ఆమె భర్త రాజశేఖర్‌రెడ్డి అని తెలిసింది. గ్రామంలో కొందరు తనను డబ్బులు అడుగుతున్నారని అందుకే మంగళవారం పనిని నిలిపివేశామని ఆయన చెప్పారు. ఇరిగేషన్ ఏఈ బ్రహ్మయ్య వివరణ కోరగా, తాను బుధవారం పనుల ప్రదేశానికి వచ్చి పరిశీలిస్తానని చెప్పారు.

బ్యాంకింగ్ ఉద్యోగులకు ఏఐటీయూసీ మద్దతు

మక్తల్: దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు తెలిపిందని సంఘం జిల్లా అధ్యక్షుడు రాంమోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న, హన్మంతు, శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం స్థానిక బ్యాంకు ఉద్యోగులకు వారు మద్దతు తెలిపి విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరివల్ల దాదాపు 12లక్షల మంది బ్యాంకింగ్ ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. ఇప్పటికైనా ప్రధాని మోదీ స్పందించి బ్యాంకు ఉద్యోగులకు న్యాయం చేయాలని వారు కోరారు.

సామూహిక సెలవుకు ఉపాధ్యాయుల మద్దతు

ఊట్కూర్: సీపీఎస్ విధానం రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ టీఎస్‌సీపీఈఏ ఆధ్వర్యంలో వచ్చేనెల 1న జరిగే సామూహిక సెలవుకు మండల పీఆర్టీయూ, తపస్ ఉపాధ్యాయ సంఘాలు తమ మద్దతును ప్రకటించాయి. నిడుగూర్తిలో ఉపాధ్యాయులు సామూహిక సెలవు కోరుతూ హెచ్‌ఎం లక్ష్మారెడ్డికి దరఖాస్తును అందించారు. ఊట్కూర్‌లో జరిగిన సమావేశంలో మద్దతు తెలుపుతూ వారు మాట్లాడారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్‌కుమార్, హిమాంశుకుమార్, సుదర్శన్, గీతాబాయి, వనితజ్యోతి, అబ్దుల్ సలాం, లియాఖత్, తపస్ తాలుకా ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నర్సింహా, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

'బ్లాక్ డేగా పాటించాలి'

కోస్గి: స్థానిక జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలోని సీపీఎస్ ఉపాధ్యాయులు సామూహిక సెలవు పత్రాన్ని హెచ్‌ఎం నారాయణకు అందించారు. ఈ సందర్భంగా బహుజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్నయ్య మాట్లాడారు. 2004 సెప్టెంబర్ 1తర్వాత నియమితులైన ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాంగోపాల్‌నాయక్, శంకర్ నాయక్, కవిత, మల్లికార్జున్, రవిప్రసాద్ తదితరులు ఉన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రుబెల్లా టీకాల పంపిణీ

మక్తల్: స్థానిక దయానంద విద్యామందిర్, సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా ఆధ్వర్యంలో విద్యార్థులకు రుబెల్లా, తట్టు వ్యాక్సిన్ టీకాలను వేశారు. దాదాపు 1200 మంది బాలబాలికలకు టీకాలు వేశామని క్లబ్ అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో డీవీఎం కరస్పాండెంట్ కర్నెస్వామి, శిశుమందిర్ ఆర్గనైజర్ ఆంజనేయులు, క్లబ్ సభ్యులు బోయరవి, పాపిరెడ్డి, నరేందర్, వెంకటేష్, సుజాత, రమేష్‌రావు, వైద్యసిబ్బంది, అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో : స్థానిక గాంధీనగర్ ఉర్దూ మదర్సాలో మంగళవారం జడ్పీటీసీ సూర్యప్రకాష్‌రెడ్డి విద్యార్థులకు తట్టు రుబెల్లా టీకాల కార్యక్రమంలో పాల్గొని, మాట్లాడారు. చిన్నపొర్లలో 396 మందికి, పెద్దపొర్ల ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాక్సిన్లను వేశారు. కార్యక్రమంలో డాక్టర్లు నరేష్‌చంద్ర, నిఖిత, ఎంపీహెచ్ ఈఓ హేమలాల్, హెచ్‌ఎం గులాంరసూల్, సీఓలు మణిమాల, విజయ్‌ప్రకాష్, సురేష్, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కోస్గిలో: మండలంలోని సారంగరావుపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మీజిల్స్ రుబెల్లా టీకాలను గుండుమాల్ పీహెచ్ సీ సిబ్బంది వేసినట్లు హెచ్‌ఎం రాజశేఖర్ తెలిపారు. పాఠశాలలోని 80 మంది విద్యార్థులకు టీకాలను వేసినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం వాణి, అంగన్ వాడీ, ఆశా కార్యకర్తలు సుజాత, యాదమ్మ పాల్గొన్నారు.



వినాయకచవితికి సిద్ధమైన గణనాథులు

మక్తల్: ఈనెల 25న వినాయక చవితి సందర్భంగా గ్రామాలు, పట్టణాల్లో ప్రతిష్ఠించడానికి వినాయక ఉత్సవ విగ్రహాలు ముస్తాబయ్యాయి. పట్టణంలోని నల్ల జానమ్మ దేవాలయం సమీపంలో మహబూబ్‌నగర్ - హైదరాబాద్‌కు వెళ్లే రోడ్డు పక్కన ఉత్సవమూర్తి విగ్రహాలను గత వారం రోజులుగా విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నాయి. గత ఆరు నెలల నుంచి ఈ విగ్రహాలను తయారు చేస్తున్నామని కార్మికులు తెలిపారు. రాజస్థాన్‌కు చెందిన కార్మికులు మక్తల్ పట్టణంలో గత రెండేళ్లుగా వినాయక ఉత్సవాలకు సంబంధించి చిన్నచిన్న విగ్రహాలతో పాటు, భారీ విగ్రహాలను సైతం ఇక్కడే తయారు చేస్తున్నారు. తాము తయారుచేసిన విగ్రహాలను రూ.వంద నుంచి దాదాపు రూ.6వేల వరకు విక్రయిస్తున్నట్లు విజయ్ కుమార్, అంజప్పలు తెలిపారు. వినాయక విగ్రహాలను కొనుగోలు చేయడానికి చిన్నారులతో మొదలు పెద్దవారు ఆసక్తి చూపడంతో పట్టణంలో వినాయకచవితి సందడి నెలకొంది.



మక్తల్‌లో విక్రయానికి సిద్ధంగా ఉన్న గణనాథులు

'తుపాకీ రాముడిలా కేసీఆర్ పాలన'

నర్వ: మాటల గారడితో జనాన్ని నమ్మించే తుపాకీ రాముడిలా మన కేసీఆర్ పాలన ఉందని బీజేపీ రాష్ట్ర నాయకుడు కొండయ్య అన్నారు. నర్వ తహసీల్దార్ కార్యాలయం ముందు బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన ముట్టడిలో ఆయన పాల్గొని, మాట్లాడారు. తెలంగాణ వచ్చిందనే సంబరమే తప్పా రాష్ట్ర అభివృద్ధిలో శూన్యమన్నారు. సీఎం కేసీఆర్ కేంద్ర ప్రభుత్వమిస్తున్న సంక్షేమ పథకాలను తామే ఇస్తున్నట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. అంతకుముందు అంబేద్కర్ చౌరస్తా నుంచి తహసిల్ కార్యాలయం వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం డీటీకి వినతిని అందించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నింగిరెడ్డి, హన్మంతు, కర్నెస్వామి, పెద్దింటి ఆంజనేయులు, మండల నాయకులు కుర్వసత్యం, కృష్ణయ్య, గడ్డం నర్సింహా, కల్వాల అంజీ, ఎర్రఅంజన్న, సుధాకర్, నరేష్‌శెట్టి, ఆయా మండలాల బీజేపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



తహసిల్ ముందు చేపట్టిన ధర్నాలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు కొండయ్య

• ఇంటర్వ్యూ

కున్సి గ్రామ అభివృద్ధే లక్ష్యం

● **సర్పంచ్ జగ్గలి లక్ష్మమ్మ**



కృష్ణ : గ్రామ అభివృద్ధే నా లక్ష్యంగా పనిచేస్తానని కున్సి సర్పంచ్ జగ్గలి లక్ష్మమ్మ అన్నారు. మంగళవారం ఆమె 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

గ్రామ అభివృద్ధికి ఎలాంటి పనులు చేస్తున్నారు.?

రూ.4.50 లక్షలతో 120 మీ. సీసీ రోడ్డు, రూ.2లక్షలతో ఎస్సీ వార్డులో 30మీ. రోడ్డుతో అభివృద్ధి పనులు చేపట్టాం.

గ్రామంలో తాగునీటి ఎద్దడి ఉందా.?

గ్రామంలో నీటి ఎద్దడి లేదు. 14వ ఆర్థిక సంఘం ద్వారా మంజూరైన ఏడు బోర్లు వేయగా, ఐదింటికి మోటార్లు బిగించాం.

ప్రభుత్వానికి నిధుల కోసం ఎలాంటి ప్రతిపాదనలు పంపారు.?

కున్సి, ఖాన్ దొడ్డి గ్రామ అభివృద్ధికి మెటల్ రోడ్డుతో పాటు, ఆయా గ్రామాల మధ్య బీటీ రోడ్డు వేసేందుకు ప్రతిపాదనలు పంపాం.

పారిశుధ్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

డ్రైనేజీల శుభ్రంతో పాటు, చెత్త చెదారం తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

ప్రభుత్వం నుంచి భవనాలకు నిధులు మంజూరు అయ్యాయా.?

ప్రాథమిక ఆరోగ్య భవనం కోసం ప్రభుత్వం రూ.11.50 లక్షలు మంజూరు చేసింది.

నేడు జాబ్‌మేళా

మక్తల్: నారాయణపేట పట్టణంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో బుధవారం ఉదయం 9గంటలకు దివ్యాంగులకు జాబ్‌మేళా కార్యక్రమాన్ని నిర్వహించతలపెట్టినట్లు ఏపీఎం నారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పది పాస్, ఫెయిల్ అయిన 18నుంచి 32 ఏళ్లలోపు దివ్యాంగులు తమ తమ సర్టిఫికెట్లతో పాటు, ఆధార్ కార్డు, రెండు పాస్ ఫొటోలను తీసుకొని హాజరుకావాలని ఆయన కోరారు.

అంగన్ వాడీ కేంద్రాలను తనిఖీ

ఊట్కూర్: పట్టణంలోని సీపీఎస్, జీపీఎస్ పాఠశాలల్లోని అంగన్ వాడీ కేంద్రాలను ఐసీడీఎస్ సీడీపీఓ ఎలిజబెత్ మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. 5, 6 కేంద్రాలు మూతపడగా వాటిని పరిశీలించి గతంలో మెమోలు ఇచ్చినా మార్పు లేకపోవడంతో సబ్ కలెక్టర్‌కు నివేదిక అందించి చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని కోరినా నిర్వాహకులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. సీడీపీఓ వెంట అధికారి రవి శంకర్, గ్రామస్థులు ఉన్నారు.

రెడ్డి హాస్టల్ ఉత్సవాలకు తరలిన రెడ్డిలు

కృష్ణ: రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వెల్ గ్రామంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న రెడ్డి హాస్టల్ ఉత్సవాలకు మండలంలోని రెడ్డి సంఘం సభ్యులు మంగళవారం తరలివెళ్లారు. వెళ్లిన వారిలో ప్రహ్లాద్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మదుసూదన్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, భీంరెడ్డి తదితరులు ఉన్నారు.



మద్దూర్ పోస్టాఫీసు ఎదుట సమ్మెలో పాల్గొన్న గ్రామీణ సేవకులు

కొనసాగుతున్న గ్రామీణ డాక్ సేవకుల సమ్మె

పింఛన్ల పంపిణీకి ఆటంకం.. ఇబ్బందుల్లో లబ్ధిదారులు

మద్దూర్: సమస్యల పరిష్కారం కోసం ఈనెల 16 నుంచి గ్రామీణ సేవకులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం ఏడో రోజుకు చేరింది. స్థానిక పోస్టాఫీసు ఎదుట నిరవధిక సమ్మెలో వారు పాల్గొంటుండడంతో మండలంలో పింఛన్ల పంపిణీకి ఆటంకమేర్పడింది. దీంతో లబ్ధిదారులు ఇబ్బందులనెదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఏడో వేతన సవరణ సిఫారసును వెంటనే అమలు చేయాలని, రెగ్యులరైజ్ చేయాలని, గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని గ్రామీణ డాక్ సేవకులు డిమాండ్ చేస్తున్నారు. సమ్మెలో సంఘం నాయకులు నారాయణ, పురుషోత్తం, అనంత్ రెడ్డి, భాస్కర్, చాంద్‌పాష, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

'ఆధ్యాత్మికతతో ప్రశాంత జీవనం'

కోస్గి: ఆధ్యాత్మికతతో ప్రశాంత జీవనం లభిస్తుందని ఆధ్యాత్మిక వేత్త సిద్దిలింగయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో బసవేశ్వర మందిరంలో శివ సహస్ర పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణమాస నంద జ్యోతి ముగింపు ఉత్సవాలను ఘనంగా చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనలో భగవంతుడి సేవకు అంకితమవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వీరశైవ సమాజం సభ్యులు కేనం శశిధర్, డాక్టర్‌మల్లేశ్, సురారం చంద్రప్ప, మల్లికార్జున్, శేఖర్, అక్కమహదేవి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య

ఊట్కూర్: స్థానిక కుర్వగేరిలో నివాసముంటున్న సాయిబన్న కుమార్తె లక్ష్మి(19) మంగళవారం కడుపు నొప్పి తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. లక్ష్మికి పగిరిమారి గ్రామానికి చెందిన లింగప్పతో మూడునెలల క్రితం వివాహమైంది. రాఖీ పండుగ కోసం ఇంటికి వచ్చిన లక్ష్మి పొలం కోసం తెచ్చిన పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబీకులు పేట ఆసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేశారు. జిల్లా ఆసుపత్రికి తరలించగా మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు ఎస్సై విజయ్‌కుమార్ కేసు నమోదు చేసుకొని, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విందు వినోదాలు, వేడుకలకు ఖర్చులు అంచనాలు మించుతాయి. ఆరోగ్యం, ఆహార విషయాలపై శ్రద్ధ చూపించాలి. రిటైల్, హోటల్, వైద్య రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతములతో ఉల్లాసంగా వేడుకల్లో పాల్గొంటారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. పెట్టుబడుల్లో నిదానం అవసరం. లాభిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. రియల్ ఎస్టేట్, రిటైల్, గృహనిర్మాణ రంగాలు పట్టుదలతో లక్ష్యాలు సాధిస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరులు, బంధుమిత్రులను కలుసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాల్లో కొంత అసౌకర్యానికి గురవుతారు. ఒక సమాచారం కలవరపెడుతుంది. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పెట్టుబడుకు సంబంధించిన నిర్ణయాలు వాయిదా వేయండి. షాపింగ్‌లో వస్తువుల నాణ్యత గమనించండి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. వ్యక్తిగత అవసరాల కోసం ఖర్చు చేస్తారు. కీలక నిర్ణయాలు వాయిదా వేయండి. మీ నిర్ణయాలను సమీక్షించుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. పెట్టుబడుల్లో నిదానం అవసరం. ప్రయాణాల్లో చికాకులు తప్పకపోవచ్చు. సినీ రాజకీయ రంగాలవారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బృంద కార్యక్రమాల్లో అసౌకర్యానికి గురవుతారు. స్నేహితులు, ప్రియతముల కోసం ఖర్చులు అధికం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ మర్యాదలకు భంగం కలిగే అవకాశంఉంది. కుటుంబ పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. ప్రయాణాలు,చర్చలు సత్ఫలితాలను ఇవ్వకపోవచ్చు. ఒక సమాచారం ఆందోళన కలిగిస్తుంది. న్యాయ,బోధన, కన్సల్టెన్సీ రంగాల వారికి శుభప్రదం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మనసును ఏదో వెలితి వెంటాడుతుంది. పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. క్రయవిక్రయాలలో నాణ్యత గమనించండి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో వేడుకలు, విందుల్లో పాల్గొంటారు. కొత్త పరిచయాలు లాభిస్తాయి. సాహస ప్రయత్నాలకు, పందాలకు అనుకూల సమయం కాదు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

క్రమశిక్షణతో మెలగాలి

- **ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. అశోక్‌రెడ్డి**
- **ప్రారంభమైన ప్రథమ సంవత్సరం తరగతులు**



మాట్లాడుతున్న డా. అశోక్‌రెడ్డి

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలోకి అడుగుపెట్టిన మెడికో విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ ఇష్టపడి చదివితేనే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని కళాశాల ప్రిన్సిపాల్ డా.అశోక్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మంగళవారం ఓరియెంటేషనX తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత మొట్టమొదటి వైద్య కళాశాల ఇదని, రాష్ట్రంలో ఎన్నో వైద్య కళాశాలలున్నప్పటికీ తమ కళాశాలను ఎంపిక చేసుకోవడంపై విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. బాగా చదువుకొని అటు కళాశాలకు, ఇటు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రాంకిషనX మాట్లాడుతూ వైద్య వృత్తి సేవాదృక్పథంతో ముడిపడి ఉందని, ధనార్జన కాకుండా సేవ చేయాలనే భావన ఉన్నవారే ఈ వృత్తికి అర్హులన్నారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషనX వైస్ ప్రిన్సిపాల్ డా.సునందిని, అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ డా.ఉషారాణి, బయోకెమిస్ట్రీ హెచX వోడీ డా.సుజాతరాణి, అనాటమి హెచX వోడీ డా.నవకళ్యాణి, కమ్యూనిటి మెడిసినX డా.కిరణ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

● ప్రారంభమైన ప్రథమ సంవత్సరం తరగతులు...: ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు మంగళవారం నుంచి తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ముఖ్య అతిథులు జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం విద్యార్థులతో హిప్పోక్రెటిక్ ప్రమాణం చేయించారు. కుల, మత, వర్గ, లింగ భేదాల్లేకుండా సేవా దృక్పథంతో పనిచేస్తామని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. కళాశాలకు సంబంధించిన అంశాలను కమ్యూనిటి మెడిసినX డా. కిరణ్ వివరించారు.

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి



ఆనంద్ (ఫైల్)

వనపర్తి: తెలుగు పద్యం నేర్చుకోకపోవడంతో ఉపాధ్యాయుడు మందలిస్తూ కొట్టడంతో ఈ నెల 17న కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలం శేరిపల్లికి చెందిన 3వ తరగతి విద్యార్థి ఆనంద్(11) చికిత్స పొందుతూ మృతిచెందాడు. 4 రోజులు పాటు మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స నిర్వహించారు. కాగా బాలుడికి 80శాతం కాలిన గాయాలు కావడంతో పరిస్థితి విషమించింది. దీంతో రెండు రోజుల క్రితం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. సోమవారం అర్ధరాత్రి ఆనంద్ మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. దీంతో శేరిపల్లి గ్రామంలో విషాదం నెలకొంది. కాగా జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావు, ఆర్డీవో చంద్రారెడ్డి బాలుడి తల్లిదండ్రులను పరామర్శించి, కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. దీనిలో భాగంగా ప్రభుత్వం నుంచి రూ. లక్షా, 50వేలు ఎక్స్‌గ్రేషియా, మృతుడి సోదరుడికి విద్యావలంటీర్‌గా అవకాశం కల్పిస్తామన్నారు. తల్లిదండ్రుల విన్నపం మేరకు గొర్రెల పథకంలో రెండు యూనిట్లు మంజూరు చేయడానికి అధికారులు అంగీకరించారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న రాంచందర్‌నాయక్

విద్యుతX కార్మికుల ర్యాలీ

పాలమూరు:విద్యుతX శాఖలో పనిచేస్తున్న కార్మికులందరు నిజం తెలుసుకుని సంఘం నాయకుడిని ఎన్నుకోవాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా 1104 అధ్యక్షుడు రాంచందర్‌నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం మహబూబ్‌నగర్‌ల్లా కేంద్రంలోని విద్యుతX భవనX దగ్గర 200మందితో చేపట్టిన కార్మికులర్యాలీని ఆయన జెండాఊపి ప్రారంభించారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యుతX సంస్థల పరిరక్షణతోపాటు, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు, పొరుగుసేవల సిబ్బందిని క్రమబద్ధీకరించాలన్నారు. సకాలంలో 2018నూతన వేతనాల సాధనతోపాటు ఒకే సంస్థలో పనిచేసే ఉద్యోగులందరికి ఒకేమాస్టర్ స్కేల్ వర్తింపచేయాలన్నారు. ఎన్నో ఏళ్లనుంచి విద్యుతX శాఖలో పనిచేస్తున్న కార్మికులను క్రమబద్ధీకరరించాలని టీటప్‌ను ఏర్పాటు చేసి ఐక్యపోరాటం చేసిన ఘనత 1104యూనియనX కే దక్కిందన్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కార్మికసంఘాలతో కార్మికులకు నష్టం ఉందన్నారు. ర్యాలీలో రీజియనX అధ్యక్ష, కార్యదర్శులు పాండునాయక్, శ్రీనివాసులు, స్వామి, కె.విజయభాస్కర్, సాయిక్రిష్ణ, బి.మురళీధర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో కండక్టర్ మృతి



సీటులోనే చనిపోయిన కృష్ణకుమార్

మహబూబ్‌నగర్ టౌన్: నాగర్‌కర్నూల్ ఆర్టీసీ బస్సులో మంగళవారం షాద్‌నగర్ ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహించే కృష్ణకుమార్ మృతి చెందాడు. కృష్ణకుమార్ నాగర్‌కర్నూల్‌లో బస్సు ఎక్కి మహబూబ్‌నగర్ వచ్చాడు. బస్సు బస్టాండ్‌కు చేరిన తర్వాత ప్రయాణికులందరు దిగినా ఇతను దిగకపోవడంతో నాగర్‌కర్నూల్ డిపో బస్సు కండక్టర్ సునంద లేపేందుకు ప్రయత్నించగా కదలకపోవడంతో డ్రైవర్ చంద్రశేఖర్‌రెడ్డికి తెల్పగా ఆయన వచ్చి చూసి కృష్ణకుమార్ గుండెపోటుతో చనిపోయి ఉంటాడని నిర్ణయించుకొని మహబూబ్‌నగర్ డీఎంకు తెలిపారు. అనంతరం స్థానిక రెండవ పోలీస్‌స్టేషనX లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసునమోదు చేసుకొని జిల్లా ఆస్పత్రికి తరలించారు. కృష్ణకుమార్ స్వగ్రామం వీపనగండ్ల మండలమని షాద్‌నగర్ లో ఉద్యోగం చేస్తున్నాడని వారం సెలవుఉండడంతో సొంతూరు వచ్చాడని ఆ రోగ్యం బాగాలేక పోవడం తో ఆస్పత్రిలో చూపించుకోవాలనే ఉద్దేశంతో మ హబూబ్‌నగర్ వెళ్లినట్లు బంధువులు పేర్కొన్నారు.

రైలు కింద పడి యువకుడి మృతి



గుర్తు తెలియని యువకుడి మృతదేహం

గద్వాలక్రైం : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో మంగళవారం రైలు కింద పడి గుర్తుతెలియని యువకుడు మృతి చెందినట్లు రైల్వేహెడ్‌కానిస్టేబుల్ ముజబూర్ రహిమానX తెలిపారు. ఆయన కథనం మేరకు. గద్వాల పట్టణంలోని హౌసింగ్ బోర్డుకు కొంతదూరంలో మంగళవారం రైలు కింద పడి గుర్తుతెలియని యువకుడు మృతి చెందాడన్నారు. మృతుడి వయసు దాదాపు 25 సంవత్సరాలుంటుందన్నారు. వివరాలకై తమను (9966444427) సంప్రదించాలని ఆయన కోరారు.

మిషన్ భగీరథ పనుల్లో వ్యక్తి మృతి



సోనుయాదవ్ మృతదేహం

కల్వకుర్తి రూరల్ : మిషన్ భగీరథ పైప్‌లైన్ పనుల్లో ప్రమాదవశాత్తు పైప్ మీద పడటంతో క్రేన్ ఆపరేటర్ మృతి చెందిన ఘటన మంగళవారం నాగర్‌కర్నూల్‌జిల్లా కల్వకుర్తి మండలం సుద్దకల్ గ్రామంలో చోటు చేసుకుంది. కల్వకుర్తి ఎస్సై డి.జలందర్‌రెడ్డి వివరా ల మేరకు ఉత్తరప్రదేశ్‌లోని నవీనగర్‌మెదిపూర్ ప్రాంతానికి చెందిన సోను యాదవ్(30) సాయి బాలాజి ఇంజనీరింగ్, కన్‌స్ట్రక్షన్‌లో క్రేన్ ఆపరేటర్‌గా పనిస్తున్నాడు. మంగళవారం ప్రమాదవశాత్తు పైప్‌లైన్ పనుల్లో భాగంగా పైప్ సోనుయాదవ్ తలపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడని పేర్కొన్నారు. పంచనామా నిర్వహించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పోస్టు మార్టం నిమిత్తం మృత దేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

పీఎల్‌ఆర్ పథకాన్ని విభజించాలి

- **పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ రాఘవాచారి డిమాండ్**



సమావేశంలో మాట్లాడుతున్న రాఘవాచారి

నారాయణపేటటౌన్: పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండుగా విభజించి, పాలమూరు ఎత్తిపోతలను ఫేజ్ -1 కింద చేపట్టాలని పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎం.రాఘవాచారి ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. మంగళవారం మహబూబ్‌నగర్‌జిల్లా నారాయణపేటలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇనX చార్జి సరాఫ్ కృష్ణ నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం స్థలం మార్చి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి చేపట్టిన భాగాన్ని ఫేజ్ -2 గా కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంచేసి భూముల ముంపును నివారించి రైతాంగాన్ని కాపాడాలన్నారు. పాలమూరు పథకంలో నార్లపూర్ నుంచి డిండి పేరిట నీటిని తరలించడాన్ని ఆపాలని, కృష్ణానీరు తరలించడం అవసరమైతే శ్రీశైలంకన్నా నాగార్జునX సాగర్‌లో ఎక్కువ నీరుంటుంది కనుక అక్కడినుంచే నల్గొండకు తరలించాలన్నారు. నిర్మాణం చివర్లలో ఉన్న కల్వకుర్తి భీమా, నెట్టెంపాడ్, కోయిల్ సాగర్ పథకాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. కృష్ణా నీటిని రాష్ట్రంలో మళ్లీ పంచి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు తగిన వాటా కల్పించడంతోపాటు అమలు కోసం చట్టబద్ద వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. పాత ఎత్తిపోతల పథకాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయకుండా కొత్త పథకం స్థల మార్పిడిచేసి అనేక వివాదాలు, సమస్యలు, ఆందోళనకరపరిస్థితులను ప్రభుత్వమే కల్పించిందన్నారు. నారాయణపేట రైతాంగం సాధించుకున్న జీఓ 69ను అమలు పరచాలని పోరాడుతున్నారన్నారు. సాగునీటి వివరాల ప్రకారంగా నల్గొండ జిల్లాకు ఎక్కువ నీరందించింది. సాగునీరందే భూముల శాతం 41కాగా నల్గొండ జిల్లాలో 75శాతం భూమికి నీటిని అందిస్తుంది. అదే రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలకు కాగితాల మీద 21, 13 శాతం భూములకు నీటిని అందిస్తున్నట్లు సృష్టిస్తున్నారన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్నీ మండల కేంద్రాల్లో ఈనెల 28న ధర్నాలు చేపట్టడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో సరాఫ్ కృష్ణ, జిల్లా సాధన సమితి కన్వీనర్ మనోహర్ గౌడ్, కృష్ణ భగవానX , సీపీఐ, సీపీఎం నాయకులు రాము, కాశీనాథ్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మండల స్థాయి క్రీడాపోటీలు

కోడేరు: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు పీఈటీ కృష్ణయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 14నుంచి 17 ఏళ్లలోపు బాల, బాలికలకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



వెంకటేశ్వర: జయ జానకి నాయక
సత్యసాయి : నేనేరాజు నేనే మంత్రి

కొల్లాపూర్ సమాచారం

తహసీల్దార్	9000101488
వ్యవసాయాధికారి:	7288894354
ఎంపీడీఓ:	8008377455
ట్రాన్స్‌కో ఏఈ:	9440813494
పంచాయతీ కమిషనర్	9951524815
సీఐ:	9440795725
ఎస్ఐ:	9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	: 5000
కందులు	: 5050
వరి(1010రకం)	: 1450
మొక్కజొన్న	: 1410

మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ కోట్ల సురేందర్

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్, ఖోఖో ఆటల పోటీలను సర్పంచ్ కోట్ల సురేందర్ ప్రారంభించారు. ఈ ఆటల పోటీల్లో కొండూరు, జటప్రోల్, గోపాలపురం గ్రామాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎర్రశ్రీను, కృపవరం, ఉపాధ్యాయులు సురేందర్‌గౌడ్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

సోమశిలలో రజక సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



కేతూరి నారాయణ

సోమశిల(కొల్లాపూర్ రూరల్): మండల పరిధిలోని సోమశిల గ్రామంలో మంగళవారం రజక సంఘం నూతన కమిటీని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇటిక్యాల బండాలయ్య, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు నరసింహల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా కేతూరి నారాయణ, ఉపాధ్యక్షుడిగా చిన్న వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్, సహాయ కార్యదర్శిగా చిన్న, ప్రచార కార్యదర్శిగా రాజశేఖర్, కార్యదర్శులుగా రాములు, వెంకటన్నలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కేతూరి నారాయణ మాట్లాడుతూ రజకులు అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారన్నారు. ప్రభుత్వం అన్ని రంగాల్లో రజకులకు పెద్దపీట వేయాలని కోరారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా చంద్రశేఖర్



చంద్రశేఖర్‌గౌడ్‌కు నియామక పత్రాన్ని అందిస్తున్న గాజుల శ్రీనివాస్‌గౌడ్

పెద్దకొత్తపల్లి: నాగర్‌కర్నూల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా కట్టా చంద్రశేఖర్ గౌడ్‌ను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచినందుకు బీసీల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన బీసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు దుర్గయ్యగౌడ్, నగేష్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీసీ కార్మికుల రిలే దీక్ష

కొల్లాపూర్ రూరల్: ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కొల్లాపూర్ డిపో ముందు ఆవరణలో ఒక రోజు రిలే దీక్షలు చేపట్టారు. ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం లేదన్నారు. మహిళా సిబ్బందికి ప్రత్యేక చార్ట్‌ను రూపొందించాలని పేర్కొన్నారు. అలాగే అద్దె బస్సులను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ దీక్షా కార్యక్రమంలో డిపో కార్యదర్శి శశిగౌడ్, కృష్ణానాయక్, వెంకటస్వామి, ఖాజ, ఘని, సాయి, ఈశ్వర్, రహమాన్, రవిందర్, కురుమయ్య, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వారధి.. ఏడీ కట్టే సారథి!

- ఎంగంపల్లి వాగుపై ప్రజల కష్టాలు

పెంట్లవెల్లి: ఎంగంపల్లి వాగుపై వంతెన నిర్మించాలని ప్రజలు కోరుతున్నా పట్టించుకునే నాథుడే కనిపించడంలేదు. దీంతో ఆ రహదారిపై వంతెన లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు గ్రామీణులు. అధికారులు, పాలకులు అదే రహదారిపై తిరుగుతున్నా వంతెన గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. వర్షాలకు వాగులు పొంగితే గ్రామాల నుంచి మండల కేంద్రానికి వెళ్లాలంటే చుట్టూ తిరిగి పోవాల్సి వస్తోందంటున్నారు. మండల కేంద్రానికి సమీపంలో మల్లేశ్వరం, ఎంగంపల్లి గ్రామాలకు వెళ్లే దారిలో ఏండ్ల తరబడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ వాగుపై శ్రీవారి సముద్రం నుంచి విడుదలయ్యే నీరు వేసవి, వర్షాకాలం అన్న తేడా లేకుండా నిత్యం రహదారిపై పారడంతో పాకర ఏర్పడి పాదచారులు, వాహనదారులు ప్రమాదాలకు గురైన సంఘటనలు కూడా ఉన్నాయని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. అలాగే పంట పొలాలకు వెళ్లే రైతులు రాత్రి వేళల్లో పారుతున్న నీటిపై నడుచుకుంటు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నోమార్లు అధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా చొరవచూపి తమ కష్టాలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.



రోడ్డుపై పారుతున్న వాగు నీరు

వంతెన నిర్మించాలి



రహదారిపై వంతెన లేకపోవడంతో పంట పొలాలకు వెళ్లాలంటే చుట్టూ తిరిగి వెళ్లాలి.శ్రీవారి సముద్రం నుంచి నిత్యం రోడ్డుపై నీరు పారడంతో పొలం దగ్గరకు పోయేందుకు, వచ్చేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అధికారులువంతెన నిర్మించాలి.

- ఎర్ర శ్రీను

వర్షం వస్తే ఇబ్బంది



వర్షాకాలం వచ్చిందంటే మండల కేంద్రానికి వెళ్లాలంటే వంతెన ఎత్తు లేకపోవడంతో రోడ్డుపై పారుతున్న నీటి వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. చాలాసార్లు రోడ్డుపై ఉన్న గుంతలు కనపడక ప్రమాదాలు జరిగిన సంఘటనలున్నాయి.

- హరిప్రసాద్, మల్లేశ్వరం

గాయకుడు, రచయిత ముస్తఖీమ్‌కు సన్మానం



ముస్తఖీమ్‌ను సన్మానిస్తున్న సిధారెడ్డి

కొల్లాపూర్ రూరల్: కొల్లాపూర్ పట్టణం కేంద్రానికి చెందిన గాయకులు, రచయత ఎం.డి ముస్తఖీమ్‌కు ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జాగృతి కవితాంజలి కార్యక్రమంలో ఘన సన్మానం చేశారు. గాయకులు, రచయత ఎం.డి ముస్తఖీమ్ స్వయంగా రచయితే కాక గాయకుడు అని వక్తలు కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం కవులు, రచయతలకు పెద్ద పీట వేస్తోందన్నారు. గాయకులు, రచయత ఎం.డి ముస్తఖీమ్‌కు తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ ప్రముఖ కవి నందిని సిధారెడ్డి చేతుల మీదుగా శాలువా, పూలమాలలువేసి ప్రశంసాపత్రం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో తెలుగు సాహిత్య అకాడమీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీనచారి, రాష్ట్ర కార్యదర్శి కృష్ణారెడ్డి, సాహిత్య విభాగపు కన్వీనర్ వేముల నారాయణ, మిరియాల పావని, స్వాతిరెడ్డి, తదితరులు ఉన్నారు. సన్మానం పొందడం సంతోషంగా ఉందని ముస్తఖీమ్ అన్నారు.

దళితులకు మూడెకరాల భూమి పంపిణీ ఎక్కడ

- టీ మాస్ జిల్లా నాయకుడు ఈశ్వర్

కొల్లాపూర్ రూరల్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన వెంటనే దళితులను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు గాలికి వదిలివేశారని టీ మాస్ జిల్లా నాయకుడు డి.ఈశ్వర్ ఆరోపించారు. మంగళవారం ఆయన కొల్లాపూర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ హామీలు నీటి బుడగల్లా మిగిలిపోయాయన్నారు. దళితులకు ఎక్కడ మూడు ఎకరాల భూ పంపిణీ చేశారని ఆయన ప్రశ్నించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే దళితుడిని మొదటి ముఖ్యమంత్రిని చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పారని విమర్శించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు ప్రాజెక్టుల్లో ఎక్కువ శాతం దళితులు, బడుగులు నిర్వాసితులు అవుతున్నా ప్రభుత్వం వారిని ఆదుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సామాజిక అభివృద్ధి కోసం టీ మాస్ ఆధ్వర్యంలో ఆందోళనలకు సిద్ధం అవుతున్నట్లు ఆయన వివరించారు.

అందుబాటులో జింక్ సల్ఫేట్

- మండల వ్యవసాయ శాఖ అధికారి నాగరాజు

కొల్లాపూర్ రూరల్: కొల్లాపూర్ మండల రైతులకు జింకు సల్ఫేట్ అందుబాటులో ఉందని మండల వ్యవసాయ శాఖ అధికారి సి.నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి 7.26 మెట్రిక్ టన్నుల జింక్ సల్ఫేట్ వచ్చిందని పేర్కొన్నారు. 10 కేజీల బ్యాగు మీద 100 రూపాయలను రాయితీ ఇస్తాయని ఆయన వివరించారు. జింక్ సల్ఫేట్ కావాల్సిన రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకంతో పాటు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో మండల వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద తీసుకువచ్చునని ఆయన పేర్కొన్నారు. వరిలో జింకును వాడే రైతులు నాటుకు 48 గంటల ముందు వేసుకోవాలని ఆయన సూచించారు.

'విద్యార్థులందరికీ రుబెల్లా టీకాలు వేయాలి'

పెద్దకొత్తపల్లి: మండల పరిధిలోని సాతాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వైద్యాధికారులు మంగళవారం రుబెల్లా టీకాలు వేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ రుబెల్లా టీకాలను 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు కచ్చితంగా వేయించాలన్నారు. ఈ టీకాలవల్ల తట్టులాంటి వ్యాధులు దరిచేరవని పేర్కొన్నారు. తల్లిదండ్రులంతా తమ పిల్లలకు తప్పనిసరిగా రుబెల్లా టీకాలు వేయించుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు రవికుమార్, కవిత, హెచ్ఎం యూసుఫ్, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యార్థులకు టీకాలు వేస్తున్న డాక్టర్ రవికుమార్

సామూహిక సెలవుకు టీఎన్ యూఎస్ మద్దతు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని సెప్టెంబర్ 1న చేపట్టే సామూహిక సెలవుకు తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు మావిళ్ల లక్ష్మణ్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు మద్దతు ఇవ్వాలని కోరారు.

పాప వినాశాయ.. పబ్బతి ఆంజనేయా..

- పురాతన కాలంలో ప్రతిష్టించిన విగ్రహం
- దాతల సాయంతో అభివృద్ధి చెందుతున్న దేవాలయం

ఏనుగొండ(మెట్టుగడ్డ): పాప వినాశాయ... పబ్బతి ఆంజనేయా అంటూ భక్తుల పూజలందుకుంటున్నాడు పబ్బతి ఆంజనేయ స్వామి. పట్టణంలోని ఏనుగొండ గ్రామంలో గల ఎస్సీ కాలనీలో వెలసిన మహిమాన్వితుడైన ఆంజనేయస్వామి దేవాలయం చరిత్ర ఎంతో పురాతనమైంది. కాని ఇందుకు సంబంధించిన ఆధారాలు మాత్రం అందుబాటులో లేవు. పురాతన కాలంలో నాటి విగ్రహం మాత్రమే అక్కడ ఉండేది. కాలనీవాసులు చందాలు వేసుకొని ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నారు.

● పబ్బతి ఆంజనేయ స్వామికి దేవాలయానికి పైకప్పు అనేది ఉండదు. ఇరువైపుల గోడలు మాత్రమే ఉంటాయి. అప్పన్నపల్లి గ్రామంలో వెలసిన పబ్బతి ఆంజనేయ స్వామి విగ్రహం మాదిరిగానే ఇక్కడ కూడా ఆంజనేయస్వామి కొలువై ఉన్నారు. పురాతన కాలంలో ఇక్కడ విగ్రహం మా త్రమే ఉండేది. చుట్టూ చిన్న గోడ ఉండేది. అంతేకాకుండా ఆ దేవుడి విగ్రహం పక్కనే పురాతన కాలం ఎన్నో ఏళ్లనాటి మర్రిచెట్టు కూడా ఉంది. దానిపై వనరాలు ఎన్నో ఉండేవి. ఎండా, వాన నుంచి విగ్రహానికి రక్షణగా ఆ మర్రిచెట్టు ఉండేది. గతంలో ఆ విగ్రహం చుట్టూ ఉన్న గోడపైనే కూర్చోవడం, పంచాయితీలు, రచ్చబండ అక్కడే జరిగేవి. అయితే ఆ గుడిని అభివృద్ధి చేయాలని కాలనీ పెద్దలు భావించి పలువురి సహకా రంతో చందాలు వేసుకొని గోడను పెద్దగా కట్టించారు. అయినప్పటికి వెలుగులోకి రావడానికి చాలా కాలం పట్టింది. అయితే ఐదేళ్లుగా యువకులంతా కలిసి దేవాలయాన్ని అభివృద్ధి చేయడం ప్రారంభించారు. గుడికి నాలుగు వైపుల దేవాతామూర్తుల విగ్రహాలను తయారు చేయించారు. చుట్టూ ఇనుప జాలీలు తయారు చేయించారు. విగ్రహానికి వెండి, బంగారు తొడుగులు చేయించారు. అదేగుడిలో వినాయక విగ్రహం, నాగుల విగ్రహాలను కూడా ప్రతిష్ఠించారు. గుడి గోడలకు నాలుగు వైపుల ఆంజనేయ స్వా మి చిత్రాలను గీయించారు. ప్రస్తుతం గుడి ఎంతో సుందరంగా, ఆకర్షనీ యంగా రూపుదిద్దుకుంది. ప్రతి రోజు నిత్యపూజలు, ప్రతి ఏడాది శ్రీరామనవమి, హ నుమజ్జయంతి ఉత్సవాలు, కార్తీక దీ పారాధన వంటి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు.



గుడి పక్కనే ఉన్న పురాతన మర్రిచెట్టు



ఆంజనేయ స్వామి దేవాలయం (ఇన్ సెట్‌లో) గర్భగుడిలోని స్వామివారు

● పురాతన కాలం నాటి మర్రిచెట్టు

ఆంజనేయ స్వామి గుడికి ఓ విశిష్టత ఉంది. గుడి పక్కనే పురాతన కాలం నాటి మర్రిచెట్టు ఉంది. ఈ చెట్టుకు వందల ఏళ్ల చరిత్ర కూడా ఉంది. గుడిలోని విగ్రహానికి ఎండ, వాన నుంచి రక్షణగా చెట్టు కాపాడుతుంది. ఈ చెట్టు కిందే పోచమ్మ ఆలయం కూడా ఉంది. దీంతో దీన్ని పోచమ్మ మర్రిచెట్టు అని పిలుస్తారు. ప్రతి ఏడాది బోనాల పండుగ జరుపుకుంటారు. పురావస్తు శాఖ అధికారులు సైతం చెట్టు పురాత నమైందని, ఏళ్ల చరిత్ర ఉందని గుర్తించారు.

● నిత్యం పూజలు జరుగుతుంటాయి...



దేవాలయంలో ప్రతి రోజు ఉదయం, సాయంత్రం దీపారాధన, అభిషేకం, నైవేద్యం, మంగళహారతి ఉంటుంది. అంతేకాకుండా ప్రతి శనివారం సిందూరలేపనం, ఆకుపూజలు నిర్వహిస్తాం. స్వామి వారు ఎన్నో మహిమలు గలవారు. ఊరిని కాపాడడంతో పాటు భక్తుల కోర్కెలు కూడా తీరుతాయని ప్రశస్తి. భక్తుల పాపాలు తొగించే వాడు అని పిలుస్తుంటారు. ప్రతి ఏడాది శ్రీరామనవమి, హనుమజ్జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం.

- మనోహర చారి, ఆలయ పూజారి

ఈయూ నాయకుల సామూహిక దీక్షలు



సామూహిక నిరహారదీక్షలో ఆర్టీసీ ఈయూ నాయకులు

మహబూబ్‌నగర్ టౌన్: ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంప్లాయిస్ యూనియన్ రీజియన్ కార్యదర్శి సాయిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిపో ముందు సామూహిక నిరహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈయూ రీజియన్ కార్యదర్శి సాయిరెడ్డి మాట్లాడుతూ 2017 నుంచి పేస్కేల్ అమలు చేయాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, కార్మికులకు యూనిఫారంలు సరఫరాకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీక్షలో ఎస్ఎం పాష, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

మెహినిదుల్లా గోల్డ్‌కప్‌కు ఏపీఎన్ సీఈ విద్యార్థి ఎంపిక

మహబూబ్‌నగర్ క్రీడలు: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆల్ ఇండియా కొరమాండల్ కింగ్ మెహినిదుల్లా గోల్డ్‌కప్ పోటీలకు జిల్లా కేంద్రంలోని జేపీఎన్ సీఈ కళాశాలల విద్యార్థి షాకీర్‌ఖాన్ ఎంపికయ్యారని కళాశాల చైర్మన్ కె.ఎస్. రవికుమార్ తెలిపారు. షాకీర్‌ఖాన్ కళాశాలలో మెకానికల్ ఇం జనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్నట్లు వెల్లడించారు. గతంలో విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలలో కూడా ప్రతిభ కనబరిచారన్నారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి వెంకటరామరావు, ప్రిన్సిపల్ ఎస్.ము రళి అభినందనలు తెలిపారు.

కేజీబీవీ కార్మికుల వేతనాలు పెంచాలి

- ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరికి వినతిపత్రాన్ని ఇచ్చిన కేజీబీవీ నాయకులు

పాలమూరు: కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్‌కు వేతనాలు పెంచాలని, బోధన, బోధనేతర సిబ్బందిని పర్మనెంట్ చేయాలని తెలంగాణ ప్రగతిశీల కస్తూర్బా గాంధీ విద్యాలయ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) ప్రతినిధి బృందం కోరింది. మంగళవారం ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరిని కలిసి ప్రతినిధి బృందం వినతి పత్రం అందజేసింది. కేజీబీవీలో పని చేసే కార్మికులు, బోధన, బోధనేతర సిబ్బంది సమస్యలను వివరించారు. కాంట్రాక్టు,ఔట్‌సోర్సింగ్ కనీసవేతన జీ.వో నెం.14ప్రకారం బోధనేతర సిబ్బందికి జీతాలు రూ.14,500లు పెంచాలన్నారు. రోజుకు ఎనిమిది గంటలు, వారానికి ఒక్కరోజు సెలవు, జాతీయ, పండుగ సెలవులు, ప్రసూతి సెలవులను అమలు చేయాలన్నారు. ప్రతి విద్యాలయానికి ఇద్దరు ఏ.ఎన్.ఎంలను నియమించాలన్నారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, ఉపాధ్యక్షురాలు ఎస్.ఎల్ పద్మ, పి.అరుణ్‌కుమార్, సాంబశివుడు, సి. హనుమంతు, అంబదాసు, అరు ణ, షాహెద, మంగమ్మ ఉన్నారు.

'23న ఐటీఐ కళాశాలలో రిపోర్టు చేయండి'

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: ఎన్ సీవీటీ ప్యాట్రన్ కింద వివిధ ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్స్‌లో మొదటి, రెండవ విడతలో సీట్లు అలాట్మెంట్ అయిన అభ్యర్థులు ఈనెల 23న జిల్లా కేంద్రంలోని బాలికల ఐటీఐలో రిపోర్టు చేయాలని ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ వేమారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 7997973321, 7997973364ను సంప్రంచాలని కోరారు.

ఇష్టపడి చదివితే మంచి భవిష్యత్తు

● డీఆర్‌ఓ కె. వెంకటేశ్వర్లు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: ప్రభుత్వం విద్యాభివృద్ధికి అన్నివిధాల కృషి చేస్తోందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని డీఆర్‌ఓ కె. వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్ లో బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు తెలంగాణ చరిత్ర విషయాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించడం వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా పీయూ ప్రిన్సిపల్ శ్రీనాథచారి, పి. బాలింగయ్య, బీచ్ పల్లి నాయుడు విద్యార్థులకు అవగాహన కల్పించారు. బీసీ సంక్షేమశాఖ అధికారి ఎన్ . విద్యాసాగర్, ఏబీసీడబ్ల్యూఓ జె. నిర్మలాదేవి, వార్డెన్లు శ్రీధర్‌జీ, బీసీ స్టడీ సర్కిల్ సిబ్బంది మహేష్, తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్

తిరుమల	ఫిదా
బాలాజీ	లై
వెంకటాద్రి	ఫిదా
వెంకటేశ్వర గోల్డ్	నేనే రాజు నేనే మంత్రి
శ్రీనివాస	ఆనందోబ్రహ్మ
మహేశ్వరి	ప్రతిక్షణం
శ్రీకృష్ణ	టాయ్‌లెట్

కూరగాయల ధరలు



టమాట	50	క్యాప్సికమ్	48
వంకాయ	34	దొండకాయ	24
చిక్కుడు	40	దోస	20
పచ్చిమిర్చి	40	బిర్నీస్	40
బెండ	24	బీట్‌రూట్	40
బీరకాయ	30	సోరకాయ	16
కాకరకాయ	40	చామగడ్డ	40
చౌళకాయ	24	ఆలుగడ్డ	16
క్యాబేజి	24	కీరదోస	30
క్యారెట్	70	ఉల్లిగడ్డ	30

ఆకుకూరలు

పాలకూర(రూ.5)కు	06 కట్టలు
పుంటికూర(రూ.5)కు	06
గంగవాయి(రూ.5)కు	06
తోటకూర(రూ.5)కు	06
మెంతికూర(రూ.5)కు	06
కోతిమీర(రూ.5)కు	03
పుదీన(రూ.5)కు	04

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)

విద్యుత్ అధికారుల నెంబర్లు

ఏఈ టౌన్-1	- 9440813457
ఏఈ టౌన్-2	- 8331044194
ఏఈ టౌన్-3	- 9440813459
ఆప్‌రేషన్ డీఈ మహబూబ్‌నగర్	- 9440813418
ఏడీఈ పట్టణం	- 9440813431
ఎస్ఈ కంట్రోల్‌రూమ్	- 9440768928
డీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813416
ఏడీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813425
ఏఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813450
డీఈటీ	- 9440813415
ఎస్ఈ మహబూబ్‌నగర్	- 9440813414

హలో.. ఆంధ్రజ్యోతి Hello Andhrajyothy

మీ కాలనీల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

క్రైమ్, మున్సిపాలిటీ -	99859 21377
విద్యావిభాగం, క్రీడలు -	94411 41359
విద్యుత్, వ్యవసాయం -	94407 19916
వైద్యవిభాగం -	98888 16016
కలెక్టరేట్ -	92478 51278
జడ్పీసెంటర్, ఆర్టీసీ-	94417 40122
భగీరథకాలనీ -	94942 70180
పాలమూరు యూనివర్సిటీ -	81067 53804

ఇప్పుడే ఇలా ఉంటే ఎలా..?: డీఆర్‌ఓ

మహబూబ్‌నగర్ కలెక్టరేట్: టాయిలెట్ల నిర్మాణం బాగుంది. కాని ప్రెషింగ్ ట్యాప్ ద్వారా నీళ్లు రావడం లేదని ఇన్ చార్జి డీఆర్‌ఓ వెంకటేశ్వర్లు కాంట్రాక్టర్ శేఖర్‌ను ప్రశ్నించారు. ఇప్పుడే ఇలా అయితే ఎలా అని, వాటిని తొలగించి నూతనంగా మరొకటి ఫిట్టింగ్ చేయాలని ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ ఏఓ ప్రేమ్‌రాజ్‌తో కలిసి ఆయన కలెక్టరేట్ ఆవరణలో ఉద్యోగుల నిమిత్తం నిర్మించిన టాయిలెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఆర్‌ఓ మాట్లాడుతూ కాంట్రాక్టర్‌కు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

బ్యాంకు రుణాల ఎగవేతదారులపై
కఠిన చర్యలు తీసుకోవాలి

● ఆంధ్రాబ్యాంక్ ఉద్యోగుల డిమాండ్



జోనల్ మేనేజర్‌కు వినతిపత్రాన్ని ఇస్తున్న బ్యాంకు ఉద్యోగులు

పాలమూరు: రుణాలు ఎగవేతదారులపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రాబ్యాంక్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ జోనల్ కార్యాలయం దగ్గర పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాప్రతినిధులు, ధనవంతులు అధికమొత్తంలో బ్యాంకుల్లో రుణాలు తీసుకుని ఎగవేతతో చెడ్డపేరు వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగు లపై రోజురోజుకు పనిభారం పెరుగుతోందని వాపోతున్నారు. అనంతరం జోనల్ మేనేజర్ సి.ధన్ రాజ్‌కు వినతిపత్రం అందజేశారు. అవార్డు ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ కార్యదర్శి సి.హెచ్ హనుమంతు, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జె.ఇమ్మానియేల్, ఆఫీసర్స్ యూనియన్ జోనల్ కార్యదర్శి మిన్నయ్య, డిస్ట్రిక్ కార్యదర్శులు చంద్రశేఖర్, మహిపాల్‌రెడ్డి బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

'కార్మికుల ఐక్యతే అన్నింటికి పరిష్కారం'

పాలమూరు: విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కార్మికులు అందరు ఐక్యంగా ఉండటంతోనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలంగాణ విద్యుత్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.శ్రీధర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎస్.సాయిలు అన్నారు. మంగళవారం నేషనల్ ఫంక్షన్ హాలులో ఉమ్మడి జిల్లా విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల అవగాహన సదస్సును జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల అధ్యక్షతన నిర్వహించారు.అనంతరం మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల కమిటీలను వేశారు. మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా గౌరయ్య, వెంకటయ్య, శాంతయ్య, నారాయణ, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడిగా చిన్న, వనపర్తి జిల్లా అధ్యక్ష, కార్యదర్శు లుగా తిరుపతిరెడ్డి, చంద్రశేఖర్‌రావు, గద్వాల జిల్లా అధ్యక్షుడిగా రాజులను ఎన్నుకున్నారు.

'నిర్దేశించిన మేరకు పనులు జరగడం లేదు'

మహబూబ్‌నగర్ కలెక్టరేట్: ప్రతి మండలానికి నిర్దేశించిన స్థాయిలో హరితహారం, మరుగుదొడ్లు, ఇంకుడుగుంతల పనులు జరగడం లేదని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ సంబంధిత అధికారులపై ఆగ్రహంవ్యక్తం చేశారు. మంగళవారం కలెక్టర్ రెవెన్యూ సమావేశపు మందిరం నుంచి అన్ని మండలాల ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు,ఏపీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమంలో డీఎఫ్ఓ గంగారెడ్డి, డీఆర్‌డీఓ జగదీశ్వర్‌రెడ్డి, డీపీఓ వెంకటేశ్వర్లు,హ్యాండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ అధికారులు పాల్గొన్నారు.

'లక్ష్యాన్ని పూర్తి చేయాలి'

మహబూబ్‌నగర్‌కలెక్టరేట్: హరితహారం పథకంలో నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఐఎఫ్ఎస్ పీ.కె.ఝా ఆదేశించారు. మంగళవారం ఆయన హైదరాబాద్ నుంచి అన్ని జిల్లా కలెక్టర్‌లతో హరితహారం కార్యక్రమాలపై సమీక్షించారు. కలెక్టర్ రొనాల్డ్‌రోస్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వల్ల మొక్కలు నాటే కార్యక్రమానికి కొంత ఆటంకం జరిగిందని వివరించారు.

'పగటిపూటే నిమజ్జనానికి తరలించాలి'

మహబూబ్‌నగర్ టౌన్: వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించిన వారు ఈ నెల 30న పగటిపూట నిమజ్జనం చేయాలని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సూచించారు. మంగళవారం ఉత్సవ సమితి కార్యాలయంలో మండపాల నిర్వాహకుల సమావేశంలో ఈ మేరకు ప్రకటించారు. కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎమ్మెల్యే

టీడీగుట్ట: పట్టణంలోని న్యూగంజి ప్రాంతంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ రాధాఅమర్‌లు మొక్కలు నాటారు. మంగళవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా న్యూగంజితో పాటు కోర్టు సమీపంలో మొక్కలు నాటారు. అదే విధంగా 31వ వార్డులో సీసీరోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. కమిషనర్ దేవ్‌సింగ్, కౌన్సిలర్, నాయకులు పలువురు పాల్గొన్నారు.

విశాలాక్షి.. నాట్య లక్ష్మి



● విద్యతో పాటు సంస్కృతిక కార్యక్రమాలపై ఆసక్తి

భగీరథకాలనీ : విశాలాక్ష్మి నాట్య లక్ష్మిగా రాణిస్తూ విశేష ప్రతిభను కనబరుస్తోంది. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు పాఠశాల యాజమాన్యం నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొంటూ ఏ పాత్ర ఇచ్చిన చక్కటి ప్రదర్శన ఇస్తూ ఆపాత్రలో లీనమై ప్రేక్షకులను ఆకట్టుకోవడం ఆచిన్నారికి సొంతం. భగీరథ కాలనీలోని యంజీఎస్ పాఠశాలలో 3వ తరగతి అభ్యసిస్తున్న విశాలాక్షి మొదటి నుంచి తరగతిలో తోటి విద్యార్థులతో కలవిడిగా ఉంటూ అధ్యాపకులు ఇచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకొని అందరిలోకెల్ల తనకంటూ ఓప్రత్యేక గుర్తింపు పొందింది. భారతీయ సాంస్కృతిక ఉట్టిపడే విధంగా కృష్ణాష్టమి వేడుకలల్లో గోపిక వేషాధారణలో భరతనాట్యం, వెస్టెన్ డ్యాన్స్ ఇలా ఏ పాత్ర ఇచ్చిన ఆపాత్రలో జీవిస్తూ మంచిగుర్తింపు పొందుతుందని పాఠశాలలో క్లాస్ టీచర్స్ విద్యార్థి ప్రతిభ గురించి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రతి కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ బహుమతులో ఏదో ఒకటి గెలుపొందడం తప్పని సరి అంటున్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం ఇలాగే ఉంటే ఇంకా మంచి స్థాయికి విద్యార్థిని ఎదిగే దిశగా కృషి చేస్తామంటున్నారు పాఠశాల వారు.

మేడం వాళ్లు బాగా నేర్పిస్తున్నారు..

మా క్లాస్ టీచర్, డ్యాన్స్ మేడం బాగా నేర్పిస్తారు. ఆటలు ఆడటం, డ్యాన్స్ అంటే నాకు ఇష్టం. అందుకే నేర్చుకుంటున్నా. ఆటలు ఆడిన ప్రతి సారి బహుమతి గెలుచుకున్నా.

- విద్యార్థి విశాలాక్ష్మి



డాన్స్ చేస్తున్న విశాలాక్షి (ఫైల్)

1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటిద్దాం

● యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి కిష్టయ్య

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు ఏకమై పోరాటం చేయాలని యూటీఎఫ్ రాష్ట్రకోశాధికారి కిష్టయ్య పిలుపునిచ్చారు. మంగళ వారం ఆర్‌అండ్‌బిలో తెలంగాణ రాష్ట్ర ఉ పాధ్యాయ సం ఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దిన గోడపత్రికను ఆవిష్కరించారు. సంఘాల నాయకులు పాల్గొన్నారు.

'బ్యాంకింగ్ రంగాన్ని నిర్వీర్యం చేయొద్దు'

పాలమూరు: రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బ్యాంకింగ్ రంగాన్ని నిర్వీర్యం చేయొద్దని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన బ్యాంకింగ్ ఉద్యోగుల దీక్షలకు మద్దతు ప్రకటించి పాల్గొన్నారు. ఆందోళనలో రాంమ్మోహన్ , హన్మంతు, శ్రీనివాస్, రాములు, వెంకటయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి'

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎస్.నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీకళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ యాదగిరి అధ్యక్షతన డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాలన్నగౌడ్, సబ్ ఇన్‌స్పెక్టర్లు విజయ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ అధికారి సుభాషిణి, రవికుమార్, రాఘవేందర్‌రెడ్డి, డాక్టర్ శంకర్, శ్రీపతినాయుడు, మహేష్, సీహెచ్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

సత్కార్యాలన్నింటికీ మూలం 'యజ్ఞం'

● అర్యసమాజ్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్‌సింగ్ ఠాకూర్ ఆర్య

పాలమూరు: లోకకళ్యాణం, వాతావరణ శుద్ధి, సకాలవర్షాలు, దేశసమైఖ్యత తదితర సత్కార్యాలన్నింటికీ యజ్ఞం మూలమని అర్యసమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌సింగ్ ఠాకూర్ ఆర్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్యసమాజ్ మందిరంలో శ్రావణ వేద సప్తాహ పూర్ణాహుతి యజ్ఞం అర్యసమాజ్ అధ్యక్షులు డాక్టర్ యం. భరద్వాజ్‌నారాయణరావు అధ్యక్షతన నిర్వహించారు. ఏడు రోజు ల పాటు యజుర్వేదపారాయణ యజ్ఞాలను యజ్ఞబ్రహ్మాలు ప్రియదత్తశాస్త్రి, పండిత్ ఘన్ శ్యామ్‌జీ, డి.రాములుజీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆర్యసమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంచందర్‌జీ, టీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బాదిమి శివకుమార్‌లు హాజరయ్యారు.

నీలకంఠేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



పల్లకి సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు

మహబూబ్‌నగర్ టౌన్: పట్టణంలోని వీరన్నపేటలోని నీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహిరారరు. శ్రావణ మాసం చివరి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీ. అయితే అమావాస్య రావడంతో నీల కంఠేశ్వరస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నీలకంఠేశ్వరస్వామి పల్లకి సేవ నిర్వహించారు.ఊరేగింపు ప్రధాన కూడళ్లగుండా సాగి పాన్ చౌరస్తా నుంచి దేవాలయం చేరుకుంది. ఊరేగింపులో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు, మాజీ కౌన్సిలర్ అంజయ్య, పలువురు పాల్గొన్నారు.

● నీలకంఠేశ్వరస్వామి ఊరేగింపులో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని డోలు మోగించారు. అనంతరం ఆయన స్వామి పల్లకి మోసి ఊరేగింపులో పాల్గొన్నారు.

'7వ వేతన సంఘం సిఫార్సులను అమలు చేయాలి'

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: ప్రభుత్వం ఏడవ వేతన సంఘం సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్‌చేస్తూ మంగళవారం ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు భోజన విరామసమయంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

సూక్తి

మనకోసం చేసే పని
మనతోనే
అంతరించిపోతుంది.
పరుల కోసం చేసేది
శాశ్వతంగా నిలుస్తుంది.

జంబ్లింగ్ వర్డ్స్

1. LMIK ▸ ....
2. DYUT ▸ ....
3. ALTS ▸ ....
4 RCKO ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

ఔనా!

2007లో ఓ గూఢచర్యం కేసులో 14 ఉడతలను ఇరాన్ పోలీసులు అరెస్టు చేశారు.



పాండాలకు ఓ ఆసుపత్రి



నలుపు, తెలుపు రంగుల్లో ముద్దుగా కనిపించే పాండాలంటే.. చాలామందికి ఇష్టం. పాండాలను అంతరించిపోతున్న జాతులలో ఒకటిగా గుర్తించారు. వీటిని పరిరక్షించడానికి పర్యావరణవేత్తలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే 'చైనా కన్జర్వేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ది గెయింట్ పాండా (సీసీఆర్‌సీజీపీ) పనిచేస్తుంది. రోజు రోజుకీ తగ్గిపోతున్న పాండాల సంఖ్యను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చైనా ప్రభుత్వం 'డుజియాంగ్యాన్' నగరంలో పాండాల కోసమే ప్రత్యేకంగా ఓ ఆసుపత్రిని 2012లో ప్రారంభించింది. ఇది ప్రపంచంలోనే తొలి పాండా ఆసుపత్రి.

జలుబు చేసినా.. జ్వరం వచ్చినా.. డాక్టరు దగ్గరకు వెళుతుంటాం. మరి పాండాలకు జబ్బు చేస్తే? అనారోగ్యంతో అవి బాధపడుతుంటే? అందుకే వాటికోసం ప్రత్యేకంగా ఓ ఆసుపత్రి ఉంది. అందులో పాండాలను ఎంతో బాధ్యతగా చూసుకుంటారు. ప్రతి రోజూ హెల్త్ చెకప్‌లు చేస్తారు.. మంచి భోజనాన్ని అందిస్తారు. ఇది పాండాల పునరావాస కేంద్రం కూడా. అంతేకాదు ఇక్కడ పాండాలపై పరిశోధనలు చేస్తారు.

పాండాలపై పరిశోధన చేసిన తొమ్మిదిమంది వైద్యులు ఈ హాస్పిటల్‌లో పని చేస్తున్నారు. ఈ వైద్య బృందం పాండాలకి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. పాండాలు వ్యాధుల భారినా పడితే తక్షణమే వాటికి వైద్యం చేస్తారు. పాండాల సంతతిని అభివృద్ధి చెందేలా ఆసుపత్రి వైద్యులు కృషి చేస్తారు. అత్యున్నత సాంకేతిక వ్యవస్థ ఈ ఆసుపత్రిలో ఉంది. ఇది కేవలం పాండాల ఆరోగ్యాన్ని పరిరక్షించే ఆసుపత్రి మాత్రమే కాదు ఇది పాండాల ఉనికిని కాపాడే సంస్థగా కూడా పనిచేస్తుంది. ఈ ఆసుపత్రిలో మొత్తం 33 పాండాలు ఉన్నాయి. 'పాన్ పాన్' అనే పాండా అన్నింటికన్నా వయసులో పెద్దది. దాని వయసు 33 సంవత్సరాలు. పాండాల కోసం ఈ ఆసుపత్రి చేసిన కృషి వల్లే పాండాల సంఖ్య 17 శాతానికి పెరిగింది.

- పాండాల కోసం క్యారెట్లు, పాలు, కార్న్ బ్రెడ్ వంటి ఆహారపదార్థాల్ని అందిస్తారు.
- మనుషులతో ఎలా ప్రవర్తించాలో పాండాలకు చక్కగా నేర్పుతారు.
- అడవుల్లో ఒంటిరిగా సంచరించే పాండాలను, ప్రకృతి వైపరీత్యాల వల్ల కష్టాల్లో పడిన పాండాలను ఆసుపత్రికి తీసుకువచ్చి వాటిని సంరక్షిస్తారు.
- పాండాలకి ఇష్టమైన ఆహారం వెదురు చెట్లని తెలుసు కదా. పాండాల ఆహారం కోసమే ఆసుపత్రి యజమాన్యం వేల వెదురు చెట్లను పెంచుతుంది. పాండాలు హాయిగా అందులో విహరిస్తాయి. చక్కగా ఆడుకుంటాయి.



మీకు తెలుసా

- పాండా బరువు 100 నుంచి 120 కేజీల మధ్యలో ఉంటుంది.
- వీటి సగటు వయస్సు 20 సంవత్సరాలు.
- ఇప్పటి వరకూ 'బసి' అనే పాండా గరిష్ఠంగా 37 సంవత్సరాలు జీవించింది.
- పాండాలు తమ పిల్లలకి పాలిచ్చి పెంచుతాయి.
- ప్రపంచ వ్యాప్తంగా 1,864 పాండాలు మాత్రమే ఉన్నాయి.

పదాలు కనుక్కోండి

F	I	E	L	K	C	U	S	Y	E	N	O	H
N	P	B	C	A	G	Z	Q	T	T	P	F	Y
G	B	N	L	R	Z	I	Q	D	A	I	S	Y
P	O	I	F	G	O	Y	T	E	L	O	I	V
R	L	G	D	I	H	C	R	O	L	J	B	Q
H	E	A	E	L	Q	B	U	G	X	I	B	X
H	Y	W	V	R	O	V	Q	S	Q	Y	L	I
Q	S	F	O	E	A	G	M	P	F	S	Y	Y
U	L	U	S	L	N	N	I	R	Q	N	X	A
M	R	Q	W	X	F	D	I	R	O	A	C	S
L	T	U	L	I	P	N	E	U	A	P	E	T
C	K	V	C	E	X	S	U	R	M	M	X	E
D	A	F	F	O	D	I	L	S	D	M	S	R

ASTER, CROCUS, DAFFODIL, DAISY, GERANIUM, HONEYSUCKLE, LAVENDER, LILAC, LILY, MARIGOLD, ORCHID, PANSY, SUNFLOWER, TULIP, VIOLET

దారి కనుక్కోండి



మీకు తెలుసా?



మీరు చంద్రుడి పైకి వెళితే.. మీరు మీ బరువులో 16.5 శాతమే ఉంటారు.

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

చెప్పగలరా?

మందులో ఉన్నా
కానీ ముందులో లేను
దాతలో ఉన్నా
కానీ పీతలో లేను
రంగులో ఉన్నా
కానీ చెంగులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

1. ష్యభవిత్తు ▸ ....
2. మాణంరాయ ▸ ....
3. వృఅభిద్ధి ▸ ....
4. సంవరంత్స ▸ ....


నవ్వుల్ నవ్వుల్

టీచర్ : కోడి మాంసాహరా? శాకాహారా?
బిట్టు : మాంసాహారికి ఆహారం టీచర్!
టీచర్ : !!!!!!!!

జవాబులు

చెప్పగలరా? : మందారం
జంతర్‌మంతర్ : 1. భవిష్యత్తు 2. రామాయణం 3. అభివృద్ధి 4. సంవత్సరం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. MILK 2. DUTY 3. SALT 4 ROCK

బొమ్మ గీయండి





మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ

1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు

2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు

3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు

4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు

6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people

7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck

8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156

9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5

10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18

11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM

13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529


14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్

15. FAME : GOCH :: KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు

16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు

17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు

18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?



ఎ) 260 బి) 220 సి) 280 డి) 240

19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?

L_8	N_4	M_{80}
M_4	L_3	N_{25}
N_6	M_8	?


ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196

21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు

22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు

23. AA, BE, FI, OO, -------------
ఎ) EU బి) EV సి)FU డి) FV

24. AZ, CX, FT, JN, --------------
ఎ) DE బి) OF సి) FO డి)EP

25. TE, SF, QI, NN, ----------
ఎ) JU బి) KU సి) IV డి) TV

26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) ababacc డి) ఏదీకాదు

27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు

28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమ వైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం

29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడి వైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19

30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానం లోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్నట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు

31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించదలచారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.

32. అజయ్‌కు అతని తల్లిదండుల పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు

33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు

34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు

35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) 18 ÷ 3 X 4 - 5 + 3 = 20
బి) 25 ÷ 5X 3 - 6 + 4 = 15
సి) 35 ÷ 7X 6 - 4 + 7 = 33 డి) ఏదీకాదు

36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక పాశ్చాత్యాంశం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు


37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
1. Mango 2. Music 3. Margin
4. Marble 5. Medium
ఎ) Music బి) Mango సి) Medium డి) Margin

38. ఈ రోజు నవంబరు 29 ఆదివారం. ఇది లీపు సంవత్సరమైతే మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?
ఎ) బుధవారం బి) గురువారం
సి) మంగళవారం డి) ఏదీకాదు

39. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల ఏది?
ఎ) నవంబరు బి) డిసెంబరు
సి) జనవరి డి) ఏదీకాదు

40. గడియారంలో సమయం గం.2.30 నిలు అయితే గంటల ముల్లు, నిముషాల ముల్లు మధ్య కోణమెంత?
ఎ) 100^0 బి) 90^0 సి) 105^0 డి) ఏదీకాదు

(41-45)



పై రేఖాచిత్రంలో దీర్ఘచతురస్రం భారతీయులను, వృత్తం సైనికులను, త్రిభుజం పురుషులను సూచిస్తుంది. పై రేఖాచిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

41. భారతీయులైన పురుషులను సూచించే అక్షరం?
ఎ) C బి) G సి) F డి) ఏదీకాదు

42. భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) E డి) ఏదీకాదు

43. పురుషులైన భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) C బి) F సి) D డి) ఏదీకాదు

44. భారతీయులను సూచించే అక్షరం?
ఎ) F బి) B సి) A డి) ఏదీకాదు

45. కేవలం సైనికులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) E డి) ఏదీకాదు

46. అద్దంలో చూసినపుడు సమయం గం.4.20 నిలు. అయితే అసలు సమయం?
ఎ) గం.7.30ని బి) గం7.40ని
సి) గం.8.40ని డి) ఏదీకాదు

సమాధానాలు

1) ఎ	8) ఎ	15) ఎ	23) ఎ	31) ఎ	39) బి
2) బి	9) డి	16) డి	24) బి	32) సి	40) సి
3) ఎ	10) సి	17) బి	25) ఎ	33) బి	41) సి
4) సి	11) ఎ	18) బి	26) బి	34) ఎ	42) బి
5) ఎ	12) సి	19) ఎ	27) సి	35) సి	43) ఎ
6) బి	13) డి	20) సి	28) సి	36) బి	44) బి
7) సి	14) సి	21) బి	29) ఎ	37) డి	45) సి
		22) డి	30) బి	38) ఎ	46) బి

JOBS ఉద్యోగాలు

బిహెచ్ఇఎల్

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బిహెచ్ ఇఎల్)- టెక్నీషియన్ అప్రెంటిస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 310
అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
క్యాంపస్: బిహెచ్ ఇఎల్, ఇడిఎన్ , బెంగళూరు
విభాగాలు: ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్/ సివిల్/ మెకట్రానిక్ ఇంజనీరింగ్
అర్హత: 2015 జనవరి 1 నాటికి సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: ఆగస్టు 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.
ఇంటర్వ్యూలు పూర్తయ్యే తేదీ: ఆగస్టు 31
వేదిక: Bharath Heavy Electricals Limited, Electronics Division, Mysuru Road, Bengaluru - 560026
వెబ్‌సైట్: www. bheledn.com
www.bheldn.com

ఐఐటి మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)- జూనియర్ టెక్నీషియన్ కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: రిజిస్ట్రార్ 1, సిస్టమ్స్ ఇంజనీర్ 1, సెక్యూరిటీ ఆఫీసర్ 1, జూనియర్ ఇంజనీర్ 3, స్టాఫ్ నర్స్ 4, జూనియర్ టెక్నీషియన్ 12, జూనియర్ అసిస్టెంట్ 10
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో ఎంఇ/ ఎంటెక్(కంప్యూటర్ సైన్స్) + ఎనిమిదేళ్ల అనుభవం ఉండాలి లేదా 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ(కంప్యూటర్ సైన్స్) + పదేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 27 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: The Assistant Registrar, Recruitment Section, Admin. Building(First Floor), IIT Madras, Chennai - 600036
వెబ్‌సైట్: www.recruit.iitm.ac.in

డిఆర్‌డిఓ

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఓ)- జూనియర్ రీసెర్చ్ ఫెలోల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 11
అర్హత: ఫస్ట్ క్లాస్ మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఇన్ సైకాలజీ ఉత్తీర్ణత + నెట్ అర్హత పొంది ఉండాలి.
వయసు: 28 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: మొదటి రెండేళ్లు నెలకు రూ.25,000 మూడో ఏడాది నెలకు రూ.28,000 ఇస్తారు. హెచ్ ఆర్ఏ + మెడికల్ ఫెసిలిటీస్ తోపాటు కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.15000 ఇస్తారు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు రూ.10ల ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జతచేసి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Director DIPR, Lucknow Road, Timarpur, Delhi - 110054

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా
2. ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?
ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం
3. ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?
ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా
4. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్
5. ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
6. ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?
ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ
7. మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?
ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ
8. మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
9. సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?
ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు
10. ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?
ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
11. ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ
12. ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
13. ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?
ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
సి) ఎం.సి.చాగ్లా
డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్
14. భారత ప్రభుత్వం నిర్దేశిక నియమాలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనది?
ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్
15. బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?
ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ
16. ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచాయతీల ఏర్పాటును సూచిస్తుంది?
ఎ) 40 బి) 41 సి) 42 డి) 43
17. స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)
18. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?
ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) సిక్కిం డి) అస్సాం
19. గోవధను నిషేధించిన రాష్ట్రాలు?
ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
డి) మహారాష్ట్ర, తెలంగాణ
20. గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

21. మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ
22. సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తెలంగాణ డి) గుజరాత్
23. ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ
24. కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
25. మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ
26. దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు
27. ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
28. చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలని, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ
29. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
30. యువతీయువకులు, బాలబాలికలు దురల వాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?
ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ
31. రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
32. వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
33. ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?
ఎ) కోట్ల విజయభాస్కర్‌రెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టి.రామారావు
34. ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?
ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
సి) విద్య హక్కు
డి) ప్రభుత్వ సహాయ హక్కు
35. ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొందించుకోవాలని తెలిపే అధికరణం?
ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు
36. పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?
ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)
37. యుపిఎ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
38. వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976
39. నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?
ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్
40. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?
ఎ) రూ.500 బి) రూ.1000
సి) రూ.1200 డి) రూ.1500
41. వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?
ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యాన
సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ
42. నిర్దేశిక నియమాలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటిది అని అన్న దౌత్యవేత్త, న్యాయకోవిదుడు ఎవరు?
ఎ) ఎల్.ఎం.సింఘ్వి బి) కె.టి.షా
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
43. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగం సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
44. యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)
45. ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?
ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
సి) ఎ, బి డి) ఎవరూ కాదు
46. అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?
ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50
47. వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ
48. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు

1) ఎ	8) బి	15) సి
2) బి	9) డి	16) ఎ
3) సి	10) డి	17) సి
4) సి	11) ఎ	18) ఎ
5) సి	12) సి	19) ఎ
6) బి	13) డి	20) సి
7) ఎ	14) బి	21) బి

22) డి	31) బి	40) డి
23) సి	32) బి	41) ఎ
24) సి	33) డి	42) ఎ
25) ఎ	34) ఎ	43) బి
26) బి	35) బి	44) సి
27) డి	36) సి	45) సి
28) బి	37) ఎ	46) సి
29) ఎ	38) సి	47) ఎ
30) సి	39) ఎ	48) బి

అడ్మిషన్స్

బిఐఆర్ఇడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్ఇడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపెయిర్
అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తారు.
శిక్షణ కార్యక్రమాల తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు
